# కర్నూలు I నంద్యాల వార్త

18 జూలై , 2023 మంగళవారం పేజీలు 4


## అర్జీలను సత్వరమే పరిష్కరించండి -జేసీ మౌర్య

**: జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం**



**కర్నూలు, జులై 17, ప్రభాతవార్త :** జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలను సత్వరమే నాణ్యతతో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన వినతులను జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లతో కలిసి అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా స్థాయి అధికారులు హాజరయ్యారు. జాయింట్ కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య మాట్లాడుతూ ఫిర్యాదు దారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు.. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు అర్జీలను తప్పనిసరిగా పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్ దరఖాస్తులు, బియాండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్లకుండా వచ్చిన దరఖాస్తులు మళ్లీ రీఓపెనింగ్.. కాకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. జిల్లాలో క్షేత్రస్థాయిలో జరుగుతున్న జగనన్న సురక్ష కార్యక్రమంలో అందిన సర్వీస్ రిక్వెస్ట్ లకు టోకెన్ జనరేట్ చేసి ఇంకనూ పరిష్కరించని వాటిని వెంటనే పరిష్కరించాలని, జిల్లాలో జరుగుతున్న రీ-సర్వేను స్టోన్ ప్లానిటేషన్ పనులను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.

## జర్నలిస్టులపై దాడి చేసి.. అక్రమ కేసులు పెడతారా..?

- అక్రమ కేసులతో వాస్తవాలు రాయలేని పరిస్థితి వస్తుంది...
-అదే జరిగితే అంతిమంగా ప్రజలే నష్టపోతారు..
- నేతల ఒత్తిడికి తలొగ్గి ప్రజాస్వామ్యానికి

**కర్నూలు విద్య, జులై 17, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా మహానందిలో జర్నలిస్టులపై దాడి చేయడమే కాకుండా జర్నలిస్టులపైనే అక్రమ కేసులు బనాయించడం సిగ్గుచేటని ఐజేయూ జాతీయ సమితి సభ్యులు జి కొండప్ప, కే నాగరాజు, ఏపీడబ్ల్యూజే జిల్లా గౌరవ సలహాదారు వైవి కృష్ణారెడ్డి, జిల్లా అధ్యక్షులు ఎన్ రాజు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసగౌడ్, ఏపీడబ్ల్యూజే ఎఫ్ జిల్లా అర్గనైజింగ్ కార్యదర్శి చిన్న రామాంజనేయులు అన్నారు. మహానందిలో వార్త రిపోర్టర్ మధుపై దాడి చేయడమే కాకుండా రాజ్ న్యూస్ స్టాఫ్ రిపోర్టర్, బాష్యం మధుసూధన్, వార్త రిపోర్టర్ మధుపై ఎసీ ్స,ఎస్టీ, అట్రాసిటి కింద కేసులు పెట్టడం విచిత్రంగా ఉందన్నారు. ఇటీవల కాలంలో నిజాలు రాసిన జర్నలిస్టులపై దాడులు పెరిగిపోతున్నాయన్నారు.అధికార పార్టీ ఎమ్మెల్యేలు, నేతల వత్తిడితో జర్నలిస్టులపైనే కేసులు బనాయిస్తు కొత్త సంస్కృతికి వైసీపీ నేతలు తెరలేపారన్నారు. ఈవిష సంస్కృతి ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో సమాజంలో జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలు వెలుగులోకితేలేని పరిస్థితి వస్తుందన్నారు.శివరాజ్ కుమార్, అవినాష్, మధు యూనియన్ నేతలు రాంప్రతాప్, ఓబు లేసు,శీలం శేషు, సుధాకర్, అన్వర్, రమణ, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మునెప్ప, ఎఐటియుసి నగర కార్యదర్శి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.




# వార్త రిపోర్టర్‌పై దాడి సంఘటనపై ర్యాలీ, నిరసన..!

- తాలూక స్టేషన్ ఎదురుగా భారీ ఎత్తున నిరసన
- జిల్లా ఎస్పీ దృష్టికి సంఘాల విన్నపం.. న్యాయం చేస్తామన్న ఎస్పీ



**నంద్యాల, జులై 17, ప్రభాతవార్త:** వైసీపీ నాయకులు వార్త విలేఖరిపై దాడిచేసిన సంఘటనపై జిల్లా కేంద్రమైన నంద్యాలో జర్నలిస్టు సంఘాల అధ్వర్యంలో సోమవారం పెద్ద ఎత్తున ర్యాలీ, నిరసన, అందోళన కార్యక్రమం చేపట్టారు. గత నెల 30వ తేదిన ప్రభాతవార్త లో భూ భకాసురులు అనే పేరుతో వార్త ప్రచురితమయింది. ఈవార్తలో ఎలాంటి పేరు పెట్టనప్పటికి విలేఖరిపై దాడిచేయడం గర్హనీయమని ప్రజాసంఘాలు, జర్నలిస్టు సంఘాలు అందోళన, ఆగ్రహం వ్యక్తం చేశాయి. మహానందిలో జగనన్న సురక్ష కార్యక్రమానికి విలేఖరి మధు సంఘటన స్థలానికి చేరుకోగానే వైసీపీ నాయకులు ఒటెద్దు వీరారెడ్డి అనుచరులు దాడిచేసి హత్యాయత్నం చేయబోయారు తీవ్ర గాయాలు అయిన మధు నంద్యాల ప్రభుత్వా సుపత్రిలో చికిత్స పొందారు. సాక్షాత్తు ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి సమక్షంలో పోలీసుల అధికారులు ఉండగానే దాడిచేయడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వార్తలో నిజ నిజాలు తెలుసుకొని రాస్తారని పేరు పెట్టకుండా రాసినప్పటికి మేమే అని ఊహించుకొని దాడిచేయడం అమానుష చర్య అన్నారు. తుపాకి లైసెన్స్ కలిగి ఉందని ప్రతిఒక్కరిపై గురిపెట్టి బెదిరించడం న్యాయమా అని ప్రశ్నించారు. జర్నలిస్టు సంఘ నాయకులు పిట్టం నాగవర్ధన్‌రెడ్డి, ఖండే శ్యాంసుందర్‌లాల్,మధు, చలం బాబు, మౌలాలి, పిడిఎస్‌యు నాయకులు ఎస్ఎండి రఫీ, దళిత సంఘాలు నిరసనలో పాలల్గొన్నారు. తాలూక పోలీస్‌స్టేషన్ ఎదురుగా గంటసేపు మానవహారం చేపట్టి నిరసన వ్యక్తం చేస్తు దాడి చేసిన వ్యక్తులను అరెస్టు చేయాలని, కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సిఐకి వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఎస్పీ కార్యాలయం వద్ద ఎస్పీ రఘువీర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేసి న్యాయం చేయాలని కోరారు. కేసు నమోదు చేస్తామని, న్యాయంచేస్తామని పేర్కొన్నారు. నాయకులు మాట్లాడుతూ రిపోర్టర్‌పైనే దాడి చేసి తిరిగి అతనిపైనే కేసు కట్టడం దారుణమన్నారు. విలేఖరి అంటే ఒక్కడే కాదని ఓ వ్యవస్థ అని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు ఈకార్యక్రమం చేపట్టామన్నారు. జర్నలిస్టులకు న్యాయం జరగకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. పోలీసులు దాడిచేసిన వ్యక్తులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు, హత్యాయత్నం కేసు నమోదు చేయాలని కౌంటర్ కేసు దాఖలు చేయకూడదని పేర్కొన్నారు. ఏపీడబ్ల్యూజేయు, ఏపీజేయు, సంఘాల ప్రతినిధులు, నాయకులు ప్రజా సంఘాలు పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులతో పాటు వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## రిపోర్టర్ మధుపై దాడికి నిరసన..!

**: జర్నలిస్ట్ సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా**



**కర్నూలు, జులై 17, ప్రభాతవార్త :** మహానంది మండల వార్త దిన పత్రిక రిపోర్టర్ మధుపై దాడికి పాల్పడిన ఘటనను ఖండిస్తూ ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పాణ్యం, కల్లూరు కమిటీలు సోమవారం వినూత్న రీతిలో జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కర్నూలు నగరం జర్నలిస్ట్ లతో కలిసి సంయుక్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం, గాంధీ విగ్రహం వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఏపీడబ్ల్యూజెఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి చిన్న రామాంజనేయులు, ఏపీయుడబ్ల్యూజె నాగరాజు గౌడ్, పాణ్యం నియోజకవర్గం కార్యదర్శి నీలం సత్యనారాయణ, వార్త తెలుగు దిన పత్రిక ప్రతినిధి ప్రకాష్, ఎఐటియుసి నగర కార్యదర్శి ఎస్.మునెప్ప, జనసేన పార్టీ పత్తికొండ నాయకులు మాట్లాడారు. మహానందిలో జరుగుతున్న భూఅక్రమాలపై ప్రజలు, జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళే విధంగా రిపోర్టర్ మధు వార్త రాయడంతో తమ అక్రమాలు బహిర్గతం చేసి, రాజకీయ మనుగడకు కట్టడి చేసినట్లు భావించిన దుండగులు వార్త కవరేజ్ కు వెళ్లిన రిపోర్టర్ పై కుట్ర చేసి దాడి చేయడం హేయమైన చర్య అని ఆగ్రహం చెందారు. దాడి చేసిన వారిని చట్టబద్దంగా అరెస్ట్ చేయాలని, వారి గన్ లైసెన్స్ రద్దుచేయాలనీ డిమాండ్ చేశారు. ఈ ప్రభుత్వంలో జర్నలిస్ట్ లకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన చెందారు. రాజ్యాంగంలో జర్నలిజంకు ప్రత్యేక స్థానం ఉందని, దీనిని తుంగలో తొక్కి పాలకుల అక్రమాలను వెలుగులోకి తెచ్చే జర్నలిస్ట్ లపై దాడులు, అక్రమ కేసులతో భయభ్రాంతులకు గురిచేస్తున్న పరిస్థితి నెలకొందని వారు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజెఎఫ్ కర్నూలు నగర కమిటీ సహాయ కారదర్శి మల్లికార్జున,పాణ్యం ఉపాధ్యక్షులు విజయ్ కుమార్,సహాయ కార్యదర్శి నాగేంద్ర,కల్లూరు మండలం కమిటీ కార్యదర్శి పరమేష్,సభ్యులు మధు,వార్త దిన పత్రిక సిబ్బంది వెంకటేష్,వేణు, కృష్ణ మోహన్,రమేష్,సీనియర్ జర్నలిస్ట్ లు చంద్రశేఖర్,ఇస్మాయిల్,ఐ న్యూస్ పత్రిక ప్రతినిధి విజయ్,పెద్ద ఎత్తున జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.

## శ్రీశైలం అమ్మవారి అలయం ఇన్స్‌పెక్టర్ సస్పేండ్...!!

**శ్రీశైలంప్రాజెక్టు, జులై17,ప్రభాతవార్త** అష్టదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైల మహాపుణ్యక్షేత్రంలో అమ్మవారి ఆలయం ఇన్స్ పెక్టర్‌గా పనిచేస్తున్న కె.మల్లికారు ్జనను సస్పేండ్ చెస్తు ఆలయ కార్యనిర్వహణాదికారి ఎస్.లవన్న ఉత్తర్వులు జారి చేసారు.ఈ నెల 9 వ తేదిన 6 మంది భక్తులను ఎటువంటి టికెట్టు లేకుండా దేవస్థానం నిబందనలకు విరుద్దంగా అమ్మవారి ఆలయం వెనుక బాగం నుండి లోపలికి దర్శనంకు తీసుకు వెళ్లడంతో సిసి పుటేజ్‌ని పరిశీలన అనంతరం విధులల్లో నుండి తాత్కలికంగా తొలగించడం జరిగింది.ముందుగా అమ్మవారి అలయం వెనుక బాగం నుండి ఎటువంటి అనుమతి లేకుండా అలయ ఉద్యోగి దర్శనంకు తీసుకుపోతున్నప్పుడు అక్కడ విధులు నిర్వర్తిస్తున్న సేక్యూర్యూటి గార్డు కూడా ఎటువంటి అభ్యంతరం తెలపకపోవడంతో అక్కడ విధులు నిర్వర్తించిన సేక్యూర్యూటిని కూడా విధుల నుండి తోలగించడం జరిగింది.ఈ నేపధ్యాంలో ముందుగా సిసి పుటేజ్ నివేదికను చీఫ్ సేక్యూర్యూటి అఫీసర్ అయ్యన్న పరిశీలన అనంతరం నివేదిక సమర్పించడంతో సస్పేండ్ చేయడం జరిగింది.



# విధుల్లో అలసత్వం వహిస్తే క్రమశిక్షణ చర్యలు

**- జగనన్న సురక్ష క్యాంపులకు గైర్హాజరయితే కఠిన చర్యలు : స్పందనలో జిల్లా కలెక్టరు**

**నంద్యాల, జులై 17, ప్రభాతవార్త:** జగనన్న సర్క్ష క్యాంపులకు కొంత మంది నియోజకవర్గ సె ్పషల్ అధికారులు, మండల స్థాయి అధికారులు మొక్కుబడి రీతిలో హాజరవుతున్నారని అరోపణలు వినిపిస్తున్నాయని విధుల్లో అలసత్వం వహిస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ అధికారులను అదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని వైయస్ఆర్ సెంటనరీ హాల్‌లో ప్రజాఫిర్యాదుల స్పందన కార్యక్రమం నిర్వహించారు. డిఆర్వో పుల్లయ్యతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు క్యాంపు నిర్వహించే అధికారులు తమ పరిధిలోని ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి కృషిచేయాలని, రిక్వెస్టులను క్లియర్‌చేయాలని, స్థానికంగా ఉన్న కార్యాలయాలు అకస్మికంగా తనిఖీచేసి అంశాలను పరిశీలిచాలని నియోజకవర్గ స్పెషల్ అధికారులను టాస్క్‌ఫోర్స్ బృందాలను అదేశించారు. ధృవపత్రాల జారీకి సంబంధిత అధికారులకు బాధ్యతలు అప్పగించి పరిశీలించాలని జడ్పీ డిప్యూటి సిఇఓను కలెక్టరు అదేశించారు. అడిట్‌లో 959 ఈకేవైసీలు పెండింగ్‌లోఉన్నాయని మూడు రోజుల్లో చర్యలు తీసుకోవాలన్నారు. అడిట్ బృందాలు కూడ 10 శాతం ర్యాండమ్‌గా చెక్‌చేసి పరిశీలించాలన్నారు. బడిఈడు గల పిల్లల నమోదులో వాలంటీర్లు, విద్యాశాఖ చూపిస్తున్న వివరాలు వేరు వేరుగా ఉన్నాయని వీరు సమన్వయంచేసుకొని మూడు రోజుల్లో క్లియర్ చేయాలన్నార. గడప గడపకు మన ప్రభుత్వం దా ్వరా 131 పనులు ఇంకా ప్రారంభించలేదని గ్రౌండింగ్ చేయాలని అధికారులను అదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారవేదికలో కొన్ని వినతులు జాతీయ రహదారి 340సి కింద కర్నూలు నుంచి ఆత్మకూరు వెళ్లె నాలుగు లైన్ల రహదారిలో సర్వేనం.304,306,237,276లో భూములు కోల్పోయిన 56 మంది రైతులు అధిక మొత్తం నష్టపరిహారం ఇప్పించాలని కోరారు. వెలుగోడు మండలం మోత్కురు నివాసి కస్తూరి తనభర్త అంకన్న 2021లో మరణించారని అతని పెద్ద భార్య కుమారి నా దగ్గర ఉన్న పొలం పాసు బుక్కు, డెత్ సర్టిఫికెట్ ఇంటి కాగితాలు నన్ను కొట్టి తీసుకుపోయారని న్యాయం చేయాలని కోరారు. నంద్యాల పట్టణం విశ్వనగర్‌కు చెందిన షెక్ రహమ్మద్ బీ రైతు భరోసా పడలేదని సచివాలయానికి వెళ్లి అడిగితే అన్‌లైన్‌లో వెహికల్ ఉన్నట్టు చూపిస్తుందని నాకు ఎలాంటి వాహనం లేదని న్యాయం చేయాలని కోరారు. బేతంచెర్ల మండలం హనుమనగర్ నివాసి షాకృన్ని బీ భర్త ఇసూఫ్ 8 నెలల నుండి నన్ను నా పాపను వదలి వెళ్లి పోయారని ఎన్నిచోట్ల వెతికినా కనబడలేదని న్యాయం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో 225 మంది ఆర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి ఆర్జీలు కలెక్టరుక సమర్పించారు. జడ్పీ డిప్యూటి సిఇఓ సుబ్బారెడ్డి, జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## రాయలసీమ అభివృద్ధి కోసం.. గళం ఎత్తని ప్రజాప్రతినిధులు..!



- తాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలు పట్టని ప్రభుత్వం
- రాయలసీమ జిల్లాలు పారిశ్రామికంగా అభివృద్ధి చెందాలి
- మాజీ ఎంపి గంగుల

**చాగలమర్రి, జులై17, ప్రభాతవార్త:** రాయలసీమ అభివృద్ధి కోసం జిల్లాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు గళమెత్తకపోవడం విచారకరంగా ఉందని రాయలసీమ జిల్లాల్లో ఉన్న ప్రాజెక్టులు పూర్తిచేసి పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలని మాజీ ఎంపి గంగుల ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు.

2లో

## బొంది తీసిన.. వంద..!

- వంద కోసం గొంతు నులిమిన స్నేహితుడు..
- మద్యం కావాలని గొంతు పిసికి చంపిన మిత్రుడు..
- మృతిదేహంతో పోలీసుస్టేషన్ ముట్టడి..
- న్యాయం చేయాలంటూ నినాదాలు..
- ఎస్ఐ జోక్యంతో సద్దుమణిగిన వ్యవహారం..

2లో


(ఫైల్‌ఫోటో)

**నేలకొసిగి/కోసిగి, జులై 17, ప్రభాతవార్త** వంద ఎంత పనిచేసిందంటే.. మనిషి గొంతులోని బొంది(ఊపిరి)ని తీసింది.. మద్యం ఎంతటి వాడినైనా ఎమైనా చేయగలదు అనేది ఈ సాదృష్యం ద్వారా తెలుస్తోంది..మద్యం కోసం వంద ఇవ్వాలని తన మిత్రుడైన దుబ్బారి ఈరన్నను దొడ్డిచిన్న బసప్ప బలవంతం చేసాడు..అయితే ఇద్దరి మద్య ఎంతో సన్నిహితం ఉంది..అప్పటికే మద్యంతో ఉన్న బసప్ప ఇంకా మద్యం తాగాలని తన మిత్రుడుతో వంద ఇవ్వాలని దబాయించాడు..అయితే ఇద్దరు ఒకరునొకరు వాదులాడుకున్నారు.. ఇద్దరు ఒకరి గొంతు ఒకరు పట్టుకుని ఊగిసలాడారు.. ఈ నేపథ్యంలో ఈరన్న గొంతును బసప్ప గట్టిగా నులిపి బలవంతంగా గొంతు భాగంను చేతితో పిసకడంతో కిందపడి ఈరన్న(25) మృతి చెందిన సంఘటన కోసిగి మండలంలోని నేలకోసిగి గ్రామంలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది..



## నీ మాటలే నీ పతనానికి నాంది..!

- పవన్ కళ్యాణ్ హానిట్రాప్ విడియోలు చంద్రబాబు దగ్గర ఏమైనా ఉన్నాయా?
- వాలంటీర్ వ్యవస్థపై ఎందుకు నీకు ఇంత కక్ష?
- ఎంపీ, ఎమ్మెల్యేలు కాటసాని, శిల్పా, ఎమ్మెల్సీ ఇస్సాక్



**నంద్యాల విద్య, జులై 17, ప్రభాతవార్త:** అభివృద్ధి సంక్షేమ పాలనతో రాష్ట్రంలో జరుగుతున్న నూతన వ్యవస్థల పని తీరుపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలిచిందని పవన్ కళ్యాణ్ నీ మాటలే నీ పతనానికి నాందికి చేకూర్చుకుంటున్నావని నీ హానిట్రాప్ విడి యోలు ఏమైనా చంద్రబాబు దగ్గర ఉన్నాయా? వాలంటీర్ వ్యవస్థపై ఎందుకు నీకింత కక్ష అంటూ వైసీపీ ఎంపీ పోచా బ్రహ్మ నందరెడ్డి, ఎమ్మెల్యేలు శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి కాటసాని రాంభూపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష, కడప జిల్లా ఎమ్మెల్సీ రామసుబా ్బరెడ్డి, శాంతిరాం విద్యాసంస్థల డైరెక్టరు మిద్దె శివరాం. మున్సిపల్ ఛైర్మన్ మాబున్నిసాలు పేర్కొన్నారు. దేశంలోనే అత్యున్నత సంక్షేమం అమలు చేస్తున్న రాష్ట్రం ఏపీ అని ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అనునిత్యం పేద ప్రజల సంక్షేమానికి పాటుపడుతూ ఎలాంటి అవినీతికి అసా ్కరం లేకుండా లబ్దిదారులకు నేరుగా వారి ఖాతాలో జమచేయడం దేశమంతా గర్విస్తుందని పేర్కొన్నారు. అభివృద్ధి చూసి ఓర్చుకోలేని ప్రతిపక్ష నాయకులు నారాచంద్రబాబు నాయుడు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వాలంటీర్ల వ్యవస్థపై అవాకులు చవాలు పేల్చుతున్నారని మండిపడ్డారు. 2014 ఎన్నికల్లో టిడిపి మేనిఫెస్టోలో ఇచ్చినవి ఏ ఒక్కటి అయినా అమలు చేశారా అని ప్రశ్నించారు. జగన్ ముఖ్యమంత్రి అయిన తరువాత మేనిఫెస్టోలో ఇచ్చిన విధంగా 98 శాతం అమలు చేశామని చర్చకు సిద్ధమా అంటూ ప్రశ్నించారు. అభివృద్ధి అంటే కోట్ల రూపాయలతో సిసి రోడ్లు వేశాం, పిఎంజిఎస్‌వై నూతనంగా రహదారులు, నిర్మించాం నంద్యాల జిల్లాలో రూ.475 కోట్లతో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేశాం, కోవిడ్ సమయంలో వాలంటీర్లు ఎంత కష్టపడింది దేశవ్యాప్తంగా తెలుసన్నారు. ఎక్కడో ఇతర రాష్ట్రంలో తలదాచుకునే చంద్రబాబుకు, పవన్ కళ్యాణ్‌కు ఈరాష్ట్ర ప్రజలను పట్టించుకునే తీరిక ఎక్కడి అంటూ ప్రశ్నించారు. ఎంపీ రూ.30 కోట్లతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేశారన్నారు. వచ్చే ఎన్నికల్లో కూడ ముఖ్యమంత్రిగా వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిని కూర్చోబెట్టెందుకు ప్రజలందరు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. సమావేశంలో రాష్ట్ర వైయస్ఆర్ సీపీ ఐప్యాక్ ప్రతినిధులు, మార్కెట్‌యార్డు ఛైర్మన్ దేరెడ్డి మహేశ్వర్‌రెడ్డి, రాష్ట్ర విద్యుత్‌శాఖ డైరెక్టరు శశికళారెడ్డి, మాజీ కౌన్సిలర్ అనిల్ అమృత్‌రాజుతో పాటు పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ విద్యార్థినీలపై ఎలుకల దాడి..!

- పదిమంది విద్యార్థులు గాయాలు
- ఐదు మందికి తీవ్రగాయాలు
- గోనెగండ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో ఐదు మందికి చికిత్స
- గోప్యంగా ఉంచేందుకు సిబ్బంది ప్రయత్నాలు
- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన సంఘటన
- హస్టల్ లో దాదాపు 100 మంది విద్యార్థులు




**గోనెగండ్ల జులై 17ప్రభాతవార్త** మండల కేంద్రమైన గోనెగండ్ల మోడల్ స్కూల్‌లో ఇంటర్‌మీడియట్ చదువుతున్న విద్యార్థినీలపై గత నాలుగురోజుల క్రితం రాత్రి పడుకున్న సమయంలో ఎలుకలు దాడి చేశాయి.దాదాపు పది మంది కాళ్లకు, చేతులకు గాయాలయ్యాయి. అందులో ఐదు మంది షర్మిల, భారతి, చందన, స్వాతి, కల్పనకి రక్తగాయాల యాయి. వీరిని మూడు రోజుల క్రితం గోనెగండ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యచికిత్సలు చేయించారు. ఇంటర్ మీడియట్ విద్యార్థులపై ఎలుకల దాడి జరిగినట్లు వార్తలు బయటకు పొక్కితే ఇబ్బంది కలుగుతుందని సిబ్బంది సంఘటనను గోప్యంగా ఉంచేందుకు నానాతంటాలు పడినట్లు తెలిసింది.దీంతో సంఘటన ఆలస్యంగా ఆదివారం వెలుగు లోకి వచ్చింది.హస్టల్ పరిసరాలు శుభ్రంగా లేకపోవడంతో దీనికి తోడు విద్యార్థినీల గదులకు తలుపులు శిథిలావస్థకు చేరడంతో పెద్ద రంధ్రాలు ఏర్పడ్డాయి దీన్ని ఆసరగా చేసుకొని ఎలుకలు విద్యార్థుల గదులలోకి వెళ్లి సంచరిస్తున్నాట్లు విద్యార్థినీలు తెలుపుతున్నారు.. అయితే సిబ్బందిలో కూడా అశ్రద్ధ ఎక్కువగా ఉన్నట్లు సమాచారం, సిబ్బంది మద్య గొడవలు ఉండటం కారణంగా విద్యార్థులు పై శ్రద్ధ లేక పోవడంతో ఈ లాంటి సంఘటనలు జరుగుతున్నాయి. అయితే ఎలుకలు దాడి జరిగిన తరువాత విషయం బయటకు పొక్కిన తరువాత పాఠశాల అధికారులు గుట్ట చప్పుడు కాకుండా రూ.10వేలతో తలుపులకు మర్మత్తుచేయించేందుకు వడ్రింగితో ఒప్పందం కుదుర్చుకున్నారు. పాఠశాల, హస్టల్ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే ఈలాంటి సంఘటనలు జరుగుతున్నాయని పలువులు ఆరోపిస్తు న్నారు. హస్టల్ సిబ్బంది మద్య గొడవలు తీవ్రం కావడం వల్ల సిబ్బందికి విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం పెరిగిందని పిల్లల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఈ సంఘటనకు స్పందించిన పాఠశాల ఓ ఉద్యోగి మన ఇండ్లలో ఎలుకలు ఉండవా అవి మనల్ని కొరకవా ఇది అంతే ఎమి కాదులే అని నిర్లక్ష్యంగా సమాదానం ఇచ్చారు.జరగిన సంఘటన పట్ల విచారం వ్యక్తం చేసి ఇలా జరగకుండా చూస్తామని చెప్పాల్సిన వారే ఇలా సమాదానం ఇవ్వటం ఏమిటని తల్లిదం డ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైె ఉన్నతాధికారులు స్పందించి విచారణ జరిపి నిర్లక్ష్యానికి కారణమైన వారిపై **చర్యలు తీసుకోవాలని పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు.**
షహనాపర్విన్,మోడల్ స్కూల్ ప్రిన్సిపల్, గోనెగండ్ల.గత నాలుగు రోజుల క్రిత ం విద్యార్థులను ఎలుకలు కొరికాయి.వారికి గోనెగండ్ల ఆసుపత్రి యందు చికిత్స చేయించాము.విద్యార్థులకు ఏలాంటి ఇబ్బంది లేదు.అందరు పిల్లల క్షేమంగా ఉన్నారు.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకుంటాము. ఆదివారం కూడా వచ్చి పిల్లల బాగోగులు చూసుకుంటున్నాము.

# రాయలసీమ అభివృద్ధి కోసం గళం ఎత్తని ప్రజాప్రతినిధులు

(మొదటి పేజీ తరువాయి) : సోమవారం చాగలమర్రి మండలంలో ఆయన విస్తృతంగా పర్యటించారు. మండలంలో గంగుల కుటుంబానికి సానుభూతిపరుగా ఉన్న రామతుల సీశ్వరరెడ్డి, శెట్టివీడు గ్రామానికి చెందిన రామనారాయణరెడ్డి మరణించడంతో వారి కుటుంబాలను పరామర్శించి ధైర్యంగా ఉండాలన్నారు. అలాగే అనారోగ్య కారణంగా చికిత్స పొందుతున్న మాజీ డీసీసీ కార్యదర్శి షేక్ షబుల్ మొహిద్దీన్ ఇంటికి వెళ్లి ఆరోగ్య విషయాలు తెలుసుకున్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు నారపురెడ్డి కుమారుడు శ్రీనివాసరెడ్డి గృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రాన్ని ఉన్నఫలంగా విడదీసి అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాన్ని అడ్డగోలుగా తుంచి వేశారన్నారు. రెండు రాష్ట్రాలను విభజించి రాయలసీమ జిల్లాలకు తీవ్ర అన్యాయం చేశారన్నారు. రా ష్ట్రం విడిపోయేటప్పుడు రాష్ట్రంలో ఉన్న ప్రజాప్రతినిధులు గ్రేటర్ రాయలసీమ కోసం గళమెత్తకపోవడం దురదృష్టకరమన్నారు. విభజ నలో తాను పార్లమెంట్ మెంబర్‌గా కాకపోయిన కూడా రాష్ట్రం విడగొడితే రాయలసీమకు అన్యాయం జరుగుతుందని గ్రేటర్ రాయలసీమగా చేయాలని ఆనాడు అధిష్ఠానాన్ని కోరానన్నారు. రాష్ట్రం విడిపోయేటప్పటికి శ్రీశైల జలాశయంలో 811 టీఎంసీలు నీటి సామర్థ్యం కలిగి ఉందన్నారు. కృష్ణబోర్డు 8 జిల్లాలకు 511టీఎంసీల నీరు విడుదల చేయాలని, తెలంగాణకు 299టీఎంసీల నీటి వాటా ఉందని విభజన ఒప్పందంలో ఉంచారన్నారు. విడిపోయిన నాటి నుండి ఇప్పటి వరకు ప్రభుత్వాలు కూడా రాయలసీమ జిల్లాల నీటి వాటా తేల్చకుండా మభ్య పెడుతున్నరన్నారు. ఈ జిల్లాల్లోని నీటి ప్రాజెక్టులైన తెలుగుగంగ, ఎస్సార్బీసీ, కేసీ కెనాల్ కింద కాలువలు తీయకుండా ప్రభుత్వాలు జాప్యం చేస్తున్నయన్నారు. హంద్రీనీవా, వెలుగొండ ప్రాజెక్టు, అవుకు రిజర్వాయర్, పులిచింతల, గాలేరు, సిద్దేశ్వరం లాంటివన్ని పూర్తిచేస్తే రాయలసీమ జిల్లాలు అభివృద్ధి చెందుతాయన్నారు. ప్రభుత్వాలు చిన్న చిన్న పథకాలతో ప్రజలను మభ్య పెడుతున్నారే తప్ప సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయలేకపోయారన్నారు. రాయలసీమ జిల్లాల్లోని గ్రామాల్లో 80శాతం మంది వ్యవసాయం మీదనే ఆధారపడి ఉన్నారన్నారు. ఈ ప్రాజెక్టులన్ని పూర్తయితే రైతులు ప్రభుత్వాలను ఆశించకుండా వ్యవసాయం మీద ఆధారపడతారన్నారు. రాయలసీమలోని 6 జిల్లాలకు కలిపి 350 టీఎంసీల నీటిని విడుదల చేయాల్సి ఉందన్నారు. శ్రీశైలంలో 865 అడుగులు పెంచి సిద్దేశ్వరం అలుగు నిర్మాణం చేపడితే రాయలసీమ నాలుగు జిల్లాల్లోతోపాటు ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు తాగు, సాగునీరు లభిస్తుందన్నారు. ప్రకాశం జిల్లాలో ఫ్లోరైడ్ నీటి శాతం ఎక్కువగా ఉన్నందున అక్కడి ప్రజలు ఎక్కువ శాతం ఫ్లోరైడ్ బారిన పడుతున్నరన్నారు. వీటిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వాలు ప్రాజెక్టులను పూర్తి చేయాలన్నారు. రాయలసీమ జిల్లాల అభివృద్ధి కోసం చట్టసభల్లో గళమెత్తే ప్రజాప్రతినిధులు లేరని అభివృద్ధి చెందాలంటే చట్టసభల్లో మాట్లాడే నాయకులను పంపించాలన్నారు. తాను శాసనస భ్యుడిగా, ఎంపిగా ఉన్నప్పుడు రాయలసీమలో తాగు, సాగునీరు కోసం, పారి శ్రామీకరణ కోసం, పేద ప్రజల ఆర్థికాభివృద్ధి కోసం నిరంతరం చట్టసభల్లో మాట్లాడేవాడేనన్నారు. ఖనిజ సంపద అధికంగా ఉన్న రాయలసీమలో ఖనిజాన్ని వినియోగించుకునే విధానం తెలియలేదన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం గళమెత్తాలంటే వచ్చే ఎన్నికల్లో తన లాంటి వాళ్లకు అవకాశం కల్పించాలన్నారు. తనకు ఏ పార్టీ అవకాశం కలి ్పంచినా తాను ప్రజల కోసం సేవ చేస్తానని తెలిపారు. పార్టీలు అవకాశం ఇస్తే నంద్యాల పార్లమెంట్ సభ్యుడిగా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు. ఒకవేళ పార్టీలు అవకాశం ఇవ్వకపోతే నంద్యాలగాని, ఆళ్లగడ్డలో ఇండిపెండెంట్‌గా బరిలో ఉంటానన్నారు. నాయకులు శ్రీనివాసరెడ్డి, ేడీసీసీ డైరెక్టర్ సీసా వెంకటేశ్వర్లు, హనుమంతరెడ్డి, బ్రహ్మానందరెడ్డి, ఏసు, ముల్లా గౌస్‌పీరా, ముత్యాల పాడు బాషా, వంగల రామచంద్రారెడ్డి, సుధాకర్, వలి, విజయ్‌కుమార్ తదితర నాయకులు ఉన్నారు.

## బొంది తీసిన వంద..

(మొదటి పేజీ తరువాయి) : కుటుంబ సభ్యులు తెలిపిన సమాచారం మేరకు.. గ్రామానికి చెందిన ఈరన్న, చిన్నబసప్పలు కలిసి తిరిగేవారు.. కలిసి మద్యం తాగేవారు.. ఒకరుతో ఒకరు తాగడానికి ఖర్చు చేసేవారు.. ఇందులో భాగంగా ఆదివారం రాత్రి ఇద్దరు మద్యం తాగారు. ఊరిలో సుంకులమ్మ గుడి వద్ద కూర్చొని మాట్లాడుకున్నారు.. అయితే చిన్నబసప్పకు మద్యం అవసరమై తనకు మద్యం తాగడానికి వంద రూపాయిలు కావాలని ఈరన్నను అడిగాడు.. ఈరన్న తన వద్ద లేవు రేపు తాగుదామని చెప్పడం జరిగింది.. నేను నీకు చాలాసార్లు మద్యం తాగించాను.. ఇప్పుడు ఖచ్చితంగా వంద కావాలని వాదులాడాడు.. ఇద్దరు ఒకరు నొకరు వంద కోసం గతంలో జరిగిన మద్యం కోసం వాగ్వివాదం చేసుకున్నారు.. ఈ సందర్భంగా ఇద్దరు తోపులాడుకుంటూ ఒకరి గొంతు ఒకరు పట్టుకుని ముందుకు వెనకకు ఊగిసలాడారు.. అయితే ఈరన్న గొంతు చిన్నదిగా ఉండడంతో చిన్నబసప్ప తన చేతితో గట్టిగా పట్టుకోవడం జరిగింది.. ఈ సంఘటనను అందరూ చూస్తునే ఉన్నారు కానీ ఎవరు కూడా వారిని వారించలేదు.. ఎప్పుడు వీరిద్దరు అరుచుకుంటున్నారని వారికి ఎవరు సర్ది చెప్పలేదు.. కాగా ఈరన్న గొంతును గట్టిగా పిసిపి పట్టుకోవడంతో ఊపిరి ఆడక ఈరన్న కింద పడిపోయాడు.. అక్కడే ఉన్న వారు ఇది గమనించి కిందపడిన ఈరన్నను లేపేందుకు ప్రయత్నించారు..కానీ ఊపిరి ఆడలేదు.. మృతి చెంది ఉంటాడని గమనించి కోసిగి పోలీసులకు సమాచారం అందించారు.. పోలీసులు ఈరన్నను ఆదోని ప్రభుత్వాసుపత్రికి తరలించగా అక్కడ వైద్యులు పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు చెప్పారు.. ఈ సంఘటనకు సంబందించి హత్య కేసు నమోదు చేసుకుని ఇందుకు పాల్పడిన చిన్నబసప్పను అదుపులోకి తీసుకుని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.. మృతి చెందిన ఈరన్న భార్య రామలింగమ్మ 5 నెలల గర్భిణీ..

**మృతదేహంతో పోలీసు స్టేషన్ ముట్టడి:** పోస్టుమార్టం అయిపోయిన తరువాత ఈరన్న మృతదేహాన్ని కోసిగి పోలీసు స్టేషన్‌కు తరలించిన మృతుడి భార్య బంధువులు స్టేషన్‌ను ముట్టడించారు.. తమకు న్యాయం జరగాలని, నిండు గర్భిణికి అన్యాయం చేసిన వ్యక్తిని శిక్షించాలని డిమాండ్ చేస్తూ మహిళలు, గ్రామస్తులు పోలీసు స్టేషన్ వద్ద బైటాయించి నిరసన తెలిపారు.. బాదితురాలికి న్యాయం జరిగే వరకు మృతదేహాన్ని తరలించమని భీష్మించుకూర్చున్నారు.. దీంతో పోలీసుస్టేషన్ వద్ద కాస్తా గందరగోళం ఏర్పడింది.. పోలీసులకు మృతుడి భార్య బంధువుల మధ్య వాగ్వివాదం జరిగింది.. నిందితుడు చిన్నబసప్పను స్టేషన్‌నుండి బయటికి పంపాలని వాడిని చంపుతామని కోపోద్రేకంతో ఊగిపోయారు.. విషయం తెలుసుకున్న ఎస్ఐ సతీష్‌కుమార్ హుటాహుటిన స్టేషన్ చేరుకుని పరిస్థితిని సమీక్షించి గ్రామ పెద్దలతో చర్చించి బాదితురాలికి తప్పని సరిగా న్యాయం జరిగేలా చూస్తామని నిందితుడైన చిన్నబసప్పపై కేసు నమోదు చేసామని చెప్పడంతో గందరగోళం సద్దుమణిగింది.. ఈ మేరకు బాదితురాలు రామాంజినమ్మ తండ్రి, తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బసప్పపై హత్యాకేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సతీష్‌కుమార్ తెలిపారు..

## “ప్రిజం సిమెంట్ వారు పరిశ్రమను ఏర్పాటు చేయాలి”

:- రామ్‌కో సిమెంట్‌కు బదలాయిస్తే అడ్డుకుంటామని రైతుల హెచ్చరిక

**కొలిమిగుండ్ల, జూలై 17, ప్రభాతవార్త :** సిమెంట్ పరిశ్రమ నిర్మించి ఉద్యోగాలు కల్పించి, ఉపాధి చూపుతామంటేనే తమ భూములను ప్రిజం సిమెంట్ పరిశ్రమకు విక్రయించామని, ఇప్పుడు వేరే పరిశ్రమకు భూములను అప్పగిస్తామంటే మా పరిస్థితి ఎలా అంటూ కొలిమిగుండ్ల మండలంలోని కల్వటాల గ్రామానికి చెందిన రైతులు వాపోతున్నారు. ప్రిజం సిమెంటు పరిశ్రమ మైనింగ్ లీజులు రామ్‌కో సిమెంటు పరిశ్రమ వారికి విక్రయిస్తున్నారంటూ గత కొద్ది రోజులుగా మండలంలో తీవ్ర ప్రచారం జరుగుతోంది. ఈ మేరకు రామ్‌కో సిమెంటు పరిశ్రమ నడిచే భూముల్లో సర్వే కూడా చేపట్టున్నారని కల్వటాల రైతులు వాపోతున్నారు. సోమవారం కల్వటాల గ్రామానికి చెందిన పలువురు రైతులు రామ్‌కో సిమెంటు పరిశ్రమ వద్దకు చేరుకొని ప్రిజం భూములను కొనుగోలు చేయడాన్ని నిరసన వ్యక్తం చేశారు. గతంలో అతి తక్కువ ధరలకు ప్రిజం సిమెంటుకు తమ భూములను విక్రయించామని, తమకు ఆధారం లేకుండా కోల్పోయామని రైతులు వాపోతున్నారు. రామ్‌కో సిమెంట్ వద్ద ధర్నా నిర్వహించిన రైతులు అనంతరం అనంతపురం జిల్లా తాడిపత్రిలోని ప్రిజం కార్యాలయం వద్దకు చేరుకొని ప్రిజం సంస్థ మేనేజర్ అశోక్‌లాల్‌తో చర్చించారు. రైతులకు న్యాయం చేసే వరకు రామ్‌కో సిమెంట్‌కు లీజులు బదలాయించరాదని, రైతులకు అన్యాయం చేస్తే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. దీంతో జీఎం అశోక్‌లాల్ రైతుల వినతిని ప్రిజం యజమాన్యం దృష్టికి తీసుకవెళతామని ఈనెల 25వరకు రైతులు వేచి చూడాలని విజ్ఞప్తి చేశారు. కాగా ప్రిజం లీజులు రామ్‌కో సిమెంట్‌కు బదలాయిస్తే కల్వటాల, నందిపాడు, కోటపాడు గ్రామాలకు చెందిన రైతులకు తీవ్ర అన్యాం జరుగుతుందని పలువురు పెర్కొంటున్నారు.

## 106చెరువులకు నీరు ఇవ్వాలి

**పత్తికొండ, జూలై 17, ప్రభాతవార్త :** హంద్రీనీవా ద్వారా 106చెరువులకు నీరు ఇవ్వాలని అఖిలపక్ష పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం సిపిఐ, సిపిఎం, తెదేపా, జనసేన, కాంగ్రెస్, లోక్‌సత్తా పార్టీల ఆద్వర్యంలో నాయకులు ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ మోహన్‌దాస్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పందికోన రిజర్వాయర్ కింద ఉన్న కుడి, ఎడమ కాలువల పనులు పూర్తి చేసి 61400ఎకరాలకు నీరు వదలాలన్నారు. మండంలో ఎడమ కాలువ పొడిగించాలని, తుగ్గలి మండలం రాంపల్లి దగ్గర ఒక టిఎంసి మినీ రిజర్వాయర్, మద్దికెర మండలం బసినేపల్లి దగ్గర ఒక టిఎంసితో కూడిన రిజర్వాయర్ నిర్మాణం పూర్తి చేయడం ద్వారా వేలాది ఎకరాలకు సాగునీరు గ్రామాల్లో తాగునీరుతో పాటు పరోక్షంగా భూగర్భజలాలు పెరుగుతాయని ఎలాంటి నీటి వనరులు లేని మండలాలకు హంద్రీనీవా తప్ప నీటి వనరులు లేదంటే మూడు మండలాలు ఎడారిగా మారుతాయ న్నారు. తక్షణమే నియోజకవర్గంలోని సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ చౌడేశ్వరి అమ్మవారి జయంతి ఉత్సవాలు

**మిడుతూరు, జూలై17, ప్రభాతవార్త ;** మండలకేంద్రమైన మిడుతూరులో వెలసిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి జయంతి ఉత్స వాలు సోమవారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఉదయం తొగట వీర క్షత్రియుల ఆధ్వర్యంలో అమ్మవారిని అలంకరించి, భక్తిశ్రద్ధలతో, గణపతిపూజ, కుంకుమార్చన, విశేష పూజలు జరిగాయి. అనంతరం బోనాల కుండల కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ, అధిక సంఖ్యలో మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ పై దాడిచేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలి

**పత్తికొండ, జూలై17, ప్రభాతవార్త:** జర్నలిస్ట్ పై దాడిచేసిన వారిని అరెస్ట్ చేయాలని నంద్యాల జిల్లాలోని మహనంది మండల వార్త విలేకరి మధు పై దాడిచేసిన వారి పై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదుచేసి వెంటనే అరెస్ట్ చేయాలని పత్తికొండ జర్నలిస్ట్ జేఏసీ, అఖిలపక్ష కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం వారు పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ నుండి నాలుగు స్తంభాల గుడి వరకు ర్యాలీగా వచ్చి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి.రామచంద్రయ్య, టీడీపీ నాయకులు తిరుపాల్, అశోక్ కుమార్, లోక్‌సత్తా పార్టీ నాయకులు ఆనందాచారి, సీపీఎం పార్టీ నాయకులు దస్తగిరి, జర్నలిస్ట్ నాయకులు ఏపీడబ్ల్యూజేఎఫ్ తాలుకా కార్యదర్శి రాముడు, ఏపీడబ్ల్యూజే తాలుకా అధ్యక్షులు సాలరంగడులు మాట్లాడుతూ మహనంది వార్త రిపోర్టర్ మధు పై దాడిచేసిన వారి పై తక్షణమే ఎస్సీ, ఎస్టీ కేసు నమోదుచేసి అరెస్ట్‌చేయాలని వారు డిమాండ్ చేశారు. రా ష్ట్రంలో విలేకరుల పై అధికార పార్టీ నాయకుల దాడులు, దౌర్జన్యాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని వీటిని వెలుగులోకి తీసుకువస్తున్న విలేకరుల పై దాడిచేయడం తగదన్నారు. జిల్లాలో జరుగుతున్న ఇసుక అక్రమ రవాణా, భూ ఆక్రమణదారుల గురించి వెలుగులోకి తీసుకువస్తున్న రిపోర్టర్ల పై దాడులు చేయడం హేయమైన చర్యని వారన్నారు. అనంతరం వారు ఆర్డీవో మోహన్‌దాస్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని, ప్రజలు దీనిని గమనిస్తునా న్నరని త్వరలోనే వారు బుద్ధిచెబుతారని వారన్నారు. ఈ కార్యక్రమంలో సూర్య విలేకరి మధుబాబు, ఆంధ్రప్రభ విలేకరి హనుమంతు, ఆంధ్రజ్యోతి విలేకరి రాజేష్ గౌడ్, ఏబీఎన్ విలేకరి పక్కీరప్ప, సీమరత్నం విలేకరి రామాంజనేయులు, న్యాయం విలేకరి రవిచంద్ర, రాజు, గోపాల్ కృష్ణ, మంజు, రంగన్న, హరి తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో చౌడేశ్వరిదేవి జయంతి ఉత్సవ వేడుకలు

**ఆత్మకూరు జూలై17, ప్రభాతవార్త:** పట్టణంలోని తోటగేరిలో వెలసిన చౌడేశ్వరి దేవి అమ్మవారి జయంతి ఉత్స వ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు శ్రీశైలం నియోజకర్గం ఎంఎల్ఏ శిల్ప చక్రపాణిరెడ్డి ముఖ్య అతిధిగా హజరైయ్యారు. ముందుగా 2వ వార్డు కౌన్సిల్ మారు బోతుల విజయ్‌కుమార్, వైసిపి సీనియర్ నాయకులు మారు బోతుల స్వామి ఎంఎల ఏకు శాలువ, దుశ్శా లవతో పూలమాలతో బాజభజంత్రిలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఈ జయంతి ఉత్స వాల సందర్భంగా ఆలయ కమిటి సభ్యులు మారు బోతుల రామకృష్ణ, శివశంకర్, పాణ్యం క్రిష్ణయ్య, గరిక శ్రీరాములులు కలసి ఎంఎల్ఏకు ప్రత్యేక అమ్మవారి పూజలు చేయించారు. చౌడేశ్వరి అమ్మవారి దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షులు ఎన్ఎస్ సయ్యద్‌మీర్, జడ్పిటిసి శివశంకర్‌రెడ్డి, మున్సి పల్ కౌన్సి లరులు, సింగిల విండో చైర్మన్, భక్తాదులు, తదితరులు పాల్గోన్నారు.

## అక్రమ కట్టడాలను తొలగించే వరకు పోరాడుతాం

**పత్తికొండ, జూలై17, ప్రభాతవార్త:** పత్తికొండ పట్టణంలో రెడ్డిబావి వీధిలో శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం పైన చేపట్టిన అక్రమ నిర్మాణం తొలగించేంతవరకు పోరాడుతామని విశ్వహిందూ పరిషత్ నాయకులు వీర్రాజు, రామలింగడు, ఈ.రంగా గౌడ్, ఆర్యవైశ్య సంఘం నాయకులు ఈర్లదిన్నె రమేష్‌బాబు, చెక్క గోపాల్‌లు అన్నారు. సోమవారం నాలుగు స్తంభాల మండపం వద్ద రాస్తారోకో నిర్వహించారు. హిందు దేవాలయం దగ్గర అక్రమ కట్టడం చేపట్టారని దాన్ని తొలగించేంతవరకు పోరాడుతామని వారు పేర్కొన్నారు. తొలగించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు. దీని పైన సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కర్ణం చంద్ర, కర్ణం నరేష్, దండు మల్లికార్జున, పునా మల్లికార్జున, రామాంజనేయులు, గోరంట్ల తదితరులు పాల్గొన్నారు.

## పౌరసరఫరాల గోడౌన్ తనిఖీ చేసిన సబ్ కలెక్టర్

**ఆదోని రూరల్, జూలై 17, ప్రభాతవార్త :** ఆదోని పౌరసరఫరాల గోదం పాయింట్‌ను సోమవారం ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ గోదంలో ఉన్న రేషన్ నిల్వ, రికార్డ్ ్స, భద్రత తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం సబ్ కలెక్టర్ మాట్లాడుతూ రేషన్ కార్డు లబ్దిదారులకు పంపిణీ చేసే ప్రక్రియలో ఎటువంటి పొరపాట్లు జరుగకుండ చూసుకోవాలని రెవెన్యూ అధికారులకు సబ్ కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల ఉప తహశీల్దార్ వలిభాషా, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్

**గోనెగండ్ల జూలై 16 ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెద్దనేలటూరు గ్రామంలో మోహర్రం పండుగను పురస్కరించుకొని జిల్లా స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వహకులు తెలిపారు. ఈపోటీలలో గెలుపొందిన జట్లుకు ప్రథమ బహుమతి రూ.15000లను ఆర్గనైజింగ్ టీమ్ సభ్యులు, ద్వితీయ బహుమతిని రూ.10016 విశ్వబ్రాహ్మణ యూత్ అందజేస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గత క్రీడాకారులు ఈనెల 19వ తేదీ లోపు రూ.500 ప్రవేశరుసుము చెల్లించి తమ జట్టు పేరును నమోదు చేసుకోవాలని కోరారు. టెన్నిస్ బాల క్రికెట్ టోర్నమెంట్ ఈ నెల 20వ తేదిన ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. 27వ తేదిన ఫైనల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇతర వివరాలకు 9390292693, 8886137061లను సంప్రదించాలని కోరారు.

## నా కుమారుడు అస్తిని లాక్కొని బయటకు గెంటారు

-స్పందనలో ఎస్పీకి ఫిర్యాదు

**నంద్యాల, జూలై 17, ప్రభాతవార్త:** అయ్యా నా కుమారుడు నాకున్న అస్తిని లాక్కొని తన పేరుమీద అన్‌లైన్‌లో నన్ను ఇంటి నుంచి గెంటివేశాడయ్య నాకు న్యాయం చేయాలని ఆ వృద్దురాలు స్పందనలో చేసిన ఫిర్యాదు మానవత్వాన్ని మంటకలిపే విధంగా ఉన్న సంఘటన స్పందన కార్యక్రమంలో చోటుచేసుకుంది. ఉయ్యలవాడ మండలం గోవిందపల్లె గ్రామానికి చెందిన సంజమ్మ కొడుకు తోట వెంకటరాముడుపై ఫిర్యాదు చేశారు. చట్టపరిధిలోచట్టపరంగా ఉన్న సమస్యలు తక్షణమే పరిష్కారంచూపాలని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి అధికారులను అదేశించారు. స్పందనలో ఎక్కువగా సివిల్ తగాదాలు, కుటుంబ కలహాలు, అన్నదమ్ముల అస్తి పంపకాలు, మనస్పర్థలు, ఉద్యోగం ఇప్పిస్తానని మోసాలు, మొదలగు ఫిర్యాదులున్నాయని పేర్కొన్నారు. స్పందన ఫిర్యాదులను మళ్లి పునరావృతం కాకుండా చూడాలని ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్పందనకు వచ్ిచన ఫిర్యాదు దారులకు ఓంకారం దేవస్థానం వారు భోజనవసతులు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎస్పీతో పాటు సిఐ దస్తగిరి బాబు, తదితర అధికారులు పాల్గొన్నారు.

## నీటి సమస్య పరిష్కారానికి ట్యాంకును నిర్మించాలి

**ఆదోనిలీగల్, జూలై17, ప్రభాతవార్త ;** ఆదోని పట్టణంలో మంచినీటి సమస్య పరిష్కారానికై అదనంగా మరో ఎస్ఎస్ ట్యాంకు నిర్మాణం చేపట్టాలని సీపీఎం పట్టణ కార్యదర్శి లక్ష్మన్న, కార్యదర్శివర్గసభ్యులు గోపాల్, తిప్పన్న, పట్టణ కమిటీ సభ్యులు క్రిష్ణమూర్తి, వీరేష్, నాగరాజు, అజీమ్‌ఖాన్, ఎక్బాల్ కోరారు. ఈ మేరకు సోమవారం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 26వ తేదీ నుంచి 31వ తేదీ వరకు ఆదోని నుంచి కర్నూలు వరకు జరిగే మహాపాదయాత్రను జయప్రదం చేయాలని రాజరాజేశ్వరినగర్, హనుమా నగర్, మాసా మసీదు, చౌదరిబావి ప్రాంతాల్లో కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఆదోని మరియు జిల్లా సమగ్రాభివృద్ధి కోసం జరుగుతున్న పాదయాత్రలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. అలాగే ఆదోని పట్టణ జనాభాకు అనుగుణంగా మంచినీటి సమస్య పరిష్కారం కోసం అదనంగా మరో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు నిర్మించి మంచినీటి సమస్య పరిష్కరించాలని వారు తెలిపారు. వార్డుల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు.

## శ్రీ చౌడేశ్వరిమాతకు రూ.5.32లక్షల విలులైన బంగార ఆభరణం సమర్పణ

**బనగానపల్లె, జూలై17, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలం నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిమాతకు అదే గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు పి.ఎల్.తులసీశ్వర్‌రెడ్డి మరియు పి.ఎల్.నరసింహారెడ్డి సోదరులు రూ.5.32లక్షల విలువైన బంగారు ఆభరణాన్ని ఆలయం వద్ద ఆలయ ఈవో వి.ఎల్.ఎన్.రామానుజన్‌కు అందజేశారు. శ్రీ చౌడేశ్వరిమాత జయంతిని పురస్కరించుకుని సోమవారం పి.ఎల్.తులసీశ్వర్‌రెడ్డి సోదరులు కుటుంబ సమేతంగా ఆలయం వద్దకు తరలివచ్చి అమ్మవారికి పూజలు నిర్వహించి అనంతరం బంగారు ఆభరణాన్ని ఆలయ ఈవో వి.ఎల్.ఎన్. రామానుజన్‌కు అందజేశారు. ఈవో రామానుజన్ దాతలు పి.ఎల్.తులసీశ్వర్‌రెడ్డి, పి.ఎల్.నరసింహారెడ్డిల కుటుంబ సభ్యులను తగిన రీతిగా సత్కరించి అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేసి ఆలయం తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎల్ తులసీశ్వర్‌రెడ్డితోపాటు వారి సోదరి సుశీలమ్మ, బావ ఎం.సి.కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ట్రైసైకిళ్లను పంపిణీచేసిన దొనపాటి యాగంటిరెడ్డి

**బనగానపల్లె, జూలై17, ప్రభాతవార్త:** మండలంలోని పసుపల గ్రామానికి చెందిన రాముడు అనే వ్యక్తికి మరియు హరిజనవాడకు చెందిన అచ్చమ్మకు రెండు ట్రైసైకిళ్లను పారిశ్రామికవేత్త, యాగంటి ఆలయ మాజీ చైర్మన్ దొనపాటి యాగంటిరెడ్డి తన సొంత నిధులతో సోమవారం అందజేశారు. దివ్యాంగులకు మండలంలోని తమ వంతు సహకారంతో నడవలేని వారికి ట్రైసైకిళ్లను అందించడం జరుగుతుందని దొనపాటి యాగంటిరెడ్డి చెప్పారు. పసుపల మాజీ సర్పంచ్, సన్నల జనార్ధన్‌రెడ్డి అందించిన సమాచారం మేరకు రాముడికి ట్రైసైకిల్ ఇవ్వడం జరిగిందని అలాగే హరిజనవాడలోని అచ్చమ్మ నడవలేని పరిస్థితిలో ఉండడంతో వారి కుటుంబ సభ్యులు తమకు సమాచారం ఇవ్వడం జరిగిందని ఈ మేరకు ఆమె కూడా ట్రైసైకిల్ ఇవ్వడం జరిగిందని ఆయన చెప్పారు. మండలంలో పూర్తిగా నడవలేని పరిస్థితిలో ఉన్నవారు తమను కలిసినా, తమకు సమాచారం అందించినా వీలైనంతవరకు తమ వంతు సహాయం అందించడమే కాకుండా ట్రైసైకిళ్లు ఇవ్వడం జరుగుతుందని ఆయన చెప్పారు. దొనపాటి యాగంటిరెడ్డి కాళ్లు, చేతులు విరిగిన వారికి కృత్రిమ అవయవాలు అందించడం, దివ్యాంగులు ట్రైసైకిళ్లు అందించడం, పేదలకు ఆర్థిక సహాయం చేయడంలో ఆయన ఎప్పుడు ముందుంటారని మండల ప్రజలు ప్రశంశిస్తున్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు వెంకట్రామిరెడ్డి, నాగేశ్వరరెడ్డి, జనార్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలో పగిలిన గుడ్ల పై రగడ

– విచారణ చేపట్టిన సీడీపీవో

**చాగలమర్రి, జూలై17, ప్రభాతవార్త:** రెండు రోజుల క్రితం అంగన్‌వాడీ కేంద్రాలకు పంపిణీ చేస్తున్న గుడ్ల పై అంగన్‌వాడీ కేంద్రాల కార్యకర్తల మధ్య రగడ జరిగింది. ఈ విషయం పై ఆళ్లగడ్డ అంగన్‌వాడీ ప్రాజెక్టు అధికారిణి తేజేశ్వని సోమవారం విచారణ చేపట్టారు. సీడీపీవో తెలిపిన వివరాల మేరకు గతంలో అంగన్‌వాడీ కేంద్రాలకు గుడ్లు సరఫరా చేసే వాహనం బోల్తాపడడంతో గుడ్ల పగిలిపోవడంతో సెంటర్లకు పంపిణీ అయ్యే గుడ్లకు నగదును ఇచ్చారని దీంతో కార్యకర్తల మధ్య గొడవకు దారితీసి వాగ్వివాదం తీ వ్రస్థాయికి చేరి తమ దృష్టికి రావడంతో తాము విచారణ చేపట్టడం జరిగిందన్నారు. ఈ విచారణలో ఇంటింటికి వెళ్లి గుడ్లు పంపిణీ జరిగాయా లేదా అని గర్భవతులు, బాలింతలు, చిన్నారులను అడిగి తెలుసుకున్నమన్నారు. లబ్దిదారులు గుడ్లు సక్రమంగా అందుతున్నాయని తమ విచారణలో తేలిందన్నారు. అంగన్‌వాడీ సెంటర్లకు నిర్వహణ అయ్యే పౌష్టికాహారం సక్రమంగా అందించాలని లేకుంటే చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. ఆమె వెంట సూపర్‌వైజర్ సుశీల, అంగన్‌వాడీ కార్యకర్త పద్మా తదితరులు ఉన్నారు.

## వార్త విలేకరిపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



**ఆదోని రూరల్, జూలై 17, ప్రభాతవార్త**

ఉమ్మడి కర్నూలు జిల్లా మహా నందిలో వార్త విలేకరి మధుపై దాడి చేసిన వైసిపి గూండాలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆదోని జర్నలిస్టు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని స్థానిక మున్సి పల్ గ్రౌండ్ నుండి విలేకర్లు, ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు మున్సి పల్ కార్యాలయం నుండి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ధర్నా నిర్వహించి సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ ధర్నా కార్యక్రమానికి వార్త ఆర్‌సి ఇంచార్్జ బల్లారపు రమేష్‌రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి తెదేపా కర్నూలు జిల్లా పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి భూపాల్‌చౌదరి, కాంగ్రెస్ పార్టీ ఇంచార్ ్జ నీలకంతప్ప, సిపిఎం నాయకులు లక్ష్మన్న, జనసేన మండల నాయకులు పులిరాజులు హాజరయ్యారు. ఈ సందర్భంగా భూపాల్‌చౌదరి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో రోజురోజుకు విలేకర్లపై దాడులు పెరుగుతున్నాయన్నారు. అవినీతిపై వార్తలు రాస్తే విలేకర్లపై దాడులు చేస్తారా అని ప్రశ్నించారు. ప్రజాసమస్యలపై పోరాడే విలేకర్లపై దాడులు చేస్తే సామాన్య ప్రజలకు ఇంకెక్కడ న్యాయం దొరుకుతుందన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్ ్జ నీలకంతప్ప, సిపిఎం నాయకులు లక్ష్మన్న, జనసేన మండల నాయకులు పులిరాజులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వార్త విలేకర్లు రఘు, సుధాకర్, భీమా, విలేకర్లు ఉరుకుందు, గౌస్, రవి, విజయ్, చంద్ర, మునెప్ప, బసవరాజు తదితరులు పాల్గొనా న్నరు.

## గ్రామాల్లోని సమస్యలు పరిష్కరించాలి

**ఆలూరు, జూలై 17, ప్రభాతవార్త :** నియోజకవర్గ కేంద్రమైన ఆలూరుతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో నెలకొన్న సమస్యలు తక్షణమే పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మహేంద్రనాయుడు అన్నారు. సోమవారం స్పందన కార్యక్రమంలో భాగంగా తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండంలో వర్షాలు వస్తాయని రైతులు విత్తనాలు నాటితే వర్షాలు రాక రైతులు నష్టపోయారన్నారు. కావున రైతులకు నష్టపరిహారం ప్రకటించాలన్నారు. పేదలు పనులు చేసి బ్రతుకుతున్న ఉపాధి హామీ పథకాన్ని పదిరోజులు పెంచాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. గ్రామాల్లో రోడ్డు నిర్మాణ పనులు, వీధిలైట్లు, డ్రైనేజీ సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలన్నారు. గర్బవతుల సమస్యల నిమిత్తం వెంటనే మహిళా డాక్టర్‌ను నియమించాలన్నారు. గ్రామాల్లోని సమస్యలన్నీ పరిష్కరించాలని లేనిపక్షంలో ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భాషన్న, రామాంజనేయ, సిద్దప్ప రాముడు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## 18న ధర్నాను జయప్రదం చేయండి

**కొత్తపల్లి, జూలై 17, ప్రభాతవార్త:** ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న ఆషా వర్కర్ల సమస్యలను పరిష్కారించాలని ఈ నెల 18న నంద్యాల జిల్లా వైద్యాధికారి కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మీక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి స్వాములు ఆశా వర్కర్స్ మండల యూనియన్ నాయకురాలు లలితమ్మ, సోమేశ్వరీ పిలుపు నిచ్చారు. సోమవారం కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతు ఆశా వర ్కర్లతో సంభంధంలేని పనులు చేయించరాదని, రాజకీయ నాయకుల జోక్యం, బెదిరింపులు ఆపాలని తదితర సమస్యల సాధనకై చేపట్టిన ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార ్యక్రమంలో సుజాత, సుశీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ రాయలసీమ పోస్టర్లు విడుదల

**మద్దికెర, జూలై 17, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన మద్దికెరలో స్థానిక తెలుగుదేశం కార్యాలయంలో సోమవారం మిషన్ రాయలసీమ పోస్టర్లను తెదేపా మండల నాయకులు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లాల అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ గుర్తించి ప్రణాళిక ప్రకారం చెప్పింది చేసి చూపిస్తామని కర్నూలును కేంద్ర బిందువుగా గుర్తించి వ్యవసాయ పరికరాలు, పరిశోధనల హబ్ ఏర్పాటు చేసి కార్యకలాపాలు నిర్వహించి హైదరాబాద్, బెంగళూరు ఇండస్ట్రియల్ హబ్‌గా ఉమ్మడి జిల్లాను ఏర్పాటు చేస్తామని చెప్పడం ఎంతో సంతోషకరమైన విషయమన్నారు. వైసిపికి మరోసారి పెత్తనం కట్టబెడితే ప్రజల జీవితం తిరోగమన పాలవుతుందని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి రాజన్నయాదవ్, కమ్మ చంద్రన్న, పెద్ద వీరన్న, చంద్రశేఖర్‌గౌడ్, పెరవలి రామాంజి, చంద్ర, గడ్డం రామాంజి, విటోబా, భాష, హరికృష్ణ తదితరులున్నారు.

## మొహరం వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

**తుగ్గలి, జూలై 17, ప్రభాతవార్త :** మొహరం వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, ఎవరైనా గొడవలు అల్లర్లకు దిగితే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తుగ్గలి, జొన్నగిరి ఎస్ఐలు మల్లికార్జున, రామాంజనేయులు హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్ఐలు మాట్లాడుతూ హిందూ, ముస్లింల ఐక్యతకు మారుపేరైన మొహరం, పీర్లపండుగ వేడుకల్లో ఎవరైనా గొడవలకు దిగి చట్టాన్ని చేతుల్లో తీసుకోవాలనుకుంటే అలాంటి వారిపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. పీర్ల ఊరేగింపులో కానీ, పీర్ల గుండం వద్ద అలాయి తొక్కే విషయంలో కానీ ఘర్షణలు, గొడవలకు దిగితే కఠిన చర్యలు తప్పవన్నారు. దీంతో అన్ని గ్రామాలలో ప్రశాంతమైన వాతావరణం మధ్య మొహరం వేడుకలు జరుపుకోవాలని ఎస్ఐలు సూచించారు.

## వార్త రిపోర్టర్‌పై దాడి చేసిన వీరారెడ్డిని అరెస్టు చేయాలి

**ఆలూరు, జూలై 17, ప్రభాతవార్త** మహానంది వార్త రిపోర్టర్ మధుపై దాడి చేసిన వైసిపి నాయకుడు వీరారెడ్డిని అరెస్టు చేసి శిక్షించాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఆలూరు తహశీల్దార్ కార్యాలయం వద్ద ఏపియుడబ్ల్యుజె ఆద్వర్యంలో నిరసన తెలిపి తహశీల్దార్ రామాంజనేయులుకు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు స్వరూప్‌కుమార్, సహాయ కార్యదర్శి శ్రీధర్, మండల నాయకులు దానియేలు, యశోద కుమార్, రాజేష్, కృష్ణ, సురేష్, భీమా, నారాయణ, గోపాల్, ప్రైమ్ 9గోపాల్, గోవిందురాజులు, మునిస్వామి, వీరేష్, యంకప్ప పాల్గొన్నారు.

## పాదయాత్రను జయప్రదం చేయాలి

**ఆదోని రూరల్, జూలై 17, ప్రభాతవార్త**

కర్నూలు జిల్లా సమగ్రాభివృద్ధికై ఈ నెల 26వ తేదీ నుండి 31వరకు ఆదోని నుండి కర్నూలు వరకు చేపట్టే సిపిఎం మహా పాదయాత్ర జయప్రదం చేయాలని సిపిఎం సీనియర్ నాయకులు కెపి నారాయణస్వామి, సిపిఎం ఆలూరు మండల కార్యదర్శి షాకీర్, నాయకులు మైనా, నాగరాజులు పిలుపునిచ్చారు. సోమవారం జీపుజాత కార్యక్రమం హొళగుందకు చేరుకుంది. ఈ కార్యక్రమానికి సిపిఎం మండల కార్యదర్శి వెంకటేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గంలో వేదావతి, నగరడోన, రిజర్వాయర్ల నిర్మాణం పూర్తి చేసి రైతులకు సాగు, తాగునీరు అందించాలన్నారు. పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పించాలన్నారు. అందులో భాగంగా జూలై 16 నుండి 19వ తేదీ వరకు జీపుజాత కొనసాగుతుందన్నారు. హొళగుందలో ప్రభుత్వ వైద్యశాలను 50పడకల ఆసుపత్రిగా మార్చాలన్నారు. ఆదోని–హొళగుంద వరకు రోడ్డు వేయాలన్నారు. జిల్లా సమగ్రాభివృద్ధికై 26న ప్రారంభమై 31వరకు జరిగే మహా పాదయాత్రలో వేలమంది తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొనా న్నరు.

## ప్రజా సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలి

**ఆదోని, జూలై 17, ప్రభాతవార్త :** గ్రామాల్లో ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె అజయ్‌బాబు, ఏపి రైతుసంఘం జిల్లా అధ్యక్షులు కె లక్ష్మీరెడ్డి, సిపిఐ పట్టణ కార్యదర్శి సుదర్శన్‌లు డిమాండ్ చేశారు. సోమవారం సిపిఐ మండల సమితి ఆద్వర్యంలో స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం దగ్గర సిపిఐ మండల కార్యదర్శి కల్లుబావి రాజు అధ్యక్షతన ధర్నా కార్యక్రమం నిర్వహించి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో సర్పంచ్‌లు, ఎంపిటిసిలు భాద్యతలు చేపట్టి సంవత్స రాలు గడుస్తున్నా గ్రామాల్లో సిసిరోడ్లు, డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయడంలో పూర్తిగా విఫలం చెందారన్నారు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి గ్రామాల్లో తాగు, సాగునీరు, సిసిరోడ్లు, డ్రైనేజీ కాలువలు తదితర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే పాండవగల్లు పెద్దచెరువును ప్రభుత్వం స్వాధీనం చేసుకుని చెరువు కిందనున్న సాగు భూములకు నీరు అందించాలన్నారు. ఈ కార ్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి విరుపాపురం నరసప్ప, విజయ్, కుమారస్వామి, కొత్తూరు గంగన్న, ఉరుకుందు, మల్లేష్, గుడిసె ఈరన్న, ఖాజా, భీమన్న, హుసేని, రామాంజనేయులు, ఏఐటియుసి నాయకులు వెంకన్న, దినేష్, ప్రకాష్, షేక్షావలి, ఏఐవైఎఫ్ నాయకులు గిరి మల్లప్ప, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంగమేశ్వరంలో సోమవతి అమావాస్య పూజలు

**కొత్తపల్లి, జూలై 17, ప్రభాతవార్త:** సంగమేశ్వరంలో సోమవారం అమావాస్య పూజలు ఆలయ పురోహితులు తెలకపల్లి రఘురామశర్మ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఆషాడమాసంలో ఉత్తరాయణంం పోయి దక్షిణాయం ఆరంభం కావడంతో విశేష పూజలు నిర్వహించామన్నారు. దేవతా మూర్తులను ప్రత్యేకంగా అలకరించారు. శ్రీలలితాదేవి శాకాంబరి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. చిన్నగుమ్మడాపురం భక్తులు ఈ ఏడాది వర్షాలు సంమృద్ధిగా కురవాలని బిందెలతో వేపదారుశివలింగానికి జలాభిషేకం చేశారు. భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో ఆలయ ప్రాంగణం అంతా అధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

# వైభవోపేతంగా చౌడేశ్వరి అమ్మవారి జయంతి ఉత్సవం



**గడివేముల, జూలై17, ప్రభాతవార్త ;** మండలంలోని గని గ్రామంలో కొలువైన శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరి అమ్మవారి జయంతి ఉత్సవం సోమవారం కన్నుల పండువగా వైభవోపేతంగా జరిగింది. ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, అలంకరణ చేశారు. అమ్మవారి పుట్టిన రోజు పురస్కరించుకుని అమ్మవారికి పూజలు, అభిషేకాలు, లక్ష కుంకుమార్చన నిర్వహించారు. అర్చకులు అద్దాదేవి దీప్తి, అద్దా కార్తీకశర్మ ఆధ్వర్యంలో చౌడీశ్వరి అమ్మవారి పుట్టినరోజు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులందరికీ గ్రామ ప్రజల సహకారంలో ప్రసదాలు, అన్నదాన కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# స్పందన అర్జీదారులకు రెడ్‌క్రాస్ అధ్వర్యంలో అన్నదానం



**నంద్యాల హాస్పటల్, జూలై 17, ప్రభాతవార్త:** ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి జిల్లా ప్రసిడెంట్ కలెక్టరు అదేశాల మేరకు ప్రతిసోమవారం ఆర్జీదారులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. అందులో భాగంగా సోమవారం జిల్లా ఎక్సైజ్‌శాఖ సూపరింటెండెంట్ ఎం రవికుమార్‌రెడ్డి, ఫైర్ డిపార్టు మెంటు అధికారి జయన్న, ఎస్ఈబి అధికారి శ్రీధర్‌రావు జడ్పీ సిఇఓ సుబ్బారెడ్డి, రెడ్‌క్రాస్ చైర్మన్ దస్తగిరి పర్ల, ముఖ్య అతిథులుగా హాజరై 200 మంది స్పందన అర్జీదారులకు అన్నం పంపిణి చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. రెడ్‌క్రాస్ డిఎఫ్ఓ రాజునాయక్, మున్సిపల్ సుబ బ్రాయుడు తదితరులు పాల్గొన్నారు.

# వాటర్ వర్కర్ల వేతనాలు పెంచాలని డిపివోకు వినతి



**కోడుమూరు, జూలై 17, ప్రభాతవార్త ః** కోడుమూరు మేజర్ గ్రామ పంచాయితీలో గత 25 ఏళ్ల నుంచి వాటర్ వర్కర్లుగా పనిచేసు న్నా ఆశించిన మేరకు వేతనాలు ఇవ్వడం లేదని వాటర్ వర్కర్లు ఒక ప్రకటనలో ఆవేదనం వ్యక్తం చేశారు. ఈ విషయంపై సోమవారం ఇక్కడ పనిచేస్తున్న వాటర్ వర్కర్లు వేతనాలు పెంచాలని కోరుతూ జిల్లా పంచాయితీ అధికారి నాగరాజు నాయుడుకు విన్నతి పత్రం అందజేశారు. ప్రస్తుతం ఇచ్చే కాస్తో కూస్తో వేతనాలు కూడా ప్రతి నెల ఇవ్వడం లేదని, ప్రస్తుతం మార్కెట్లో అన్ని రకాల నిత్యావసర సరుకులు భారీగా పెరిగినా తమ వేతనలను పెంచడం లేదని వాపోతున్నారు. ఈ విషయంపై అనేక సార్లు తాము పడుతున్న ఇబ్బందులపై స్థానిక ఎమ్మెల్యే దృష్టికి,జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోయినా మా గోడును పట్టించుకునే వారే కరువయ్యారని వాటర్ వర్కర్ల సంఘం నాయకులు శేఖర్,వీరన్న,నాగరాజు,అంజాత్,గువ్వలశ్రీను,క్రిష్ణలు ఆందోళనవ్యక్తం చేశారు. అంతే గాక తామంతా ఏళ్ల తరపడిగా పనిచేస్తూ ఇదే వృత్తిని కొనసాగిస్తున్న నేటి వరకు తమను కాంట్రాక్టర్లుగానే గుర్తింపు ఇస్తున్నారని, కానీ రెగ్యూలర్ చేయడం లేదని వాపోతున్నారు. ఈ విధంగా చాలి చాలని వేతనాలతో బతుకులు ఈడుస్తున్న తమను గుర్తింపు ఇవ్వడం లేదన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం గుర్తించి వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. తమకు కనీస వేతనం కింద రూ.21వేలు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని,పి.ఎఫ్,ఐ.ఎఫ్‌ను అమలు చేయాలని,టెండర్లు లేకుండా ఉద్యోగాలను కొనసాగించాలని,సర్వీసును భట్టి వర్కర్లను రెగ్యూలర్ చేసి వర్కర్లను ఆదుకోవాలని కోరారు.

# జిల్లా స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్

**గోనెగండ్ల జూలై 17 ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెద్దనేలటూరు గ్రామంలో మోహర్రం పండుగను పురష్కరించుకొని జిల్లా స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వహకులు తెలిపారు.ఈపోటీలలో గెలుపొందిన జట్లుకు ప్రథమ బహుమతి రూ.15000లను ఆర్గనైజింగ్ టీమ్ సభ్యులు,ద్వితీయ బహుమతిని రూ.10016 విశ్వబ్రాహ్మణ యూత్ అందజేస్తున్నట్లు తెలిపారు.ఆసక్తి గత క్రీడాకారులు ఈనెల 19వ తేదీ లోపు రూ.500 ప్రవేశరుసుము చెల్లించి తమ జట్టు పేరును నమోదు చేసుకోవాలని కోరారు.టెన్నిస్ బాల క్రికెట్ టోర్నమెంట్ ఈ నెల 20వ తేదిన ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.27వ తేదిన ఫైనల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఇతర వివరాలకు 9390292693,8886137061లను సంప్రదించాలని కోరారు.

# నాడు పథకాలు జన్మభూమి కమిటీలకే

## - నేడు అందరికిసంక్షేమం : ఎంఎల్ఎ కాటసాని



**కోవెలకుంట్ల, జూలై 17,ప్రభాతవార్త :** నాడు తెలుగు దేశం హాయాములో ప్రజలందరికి పథకాలు అందలేదు కాని జన్మభూమి కమిటీ సభ్యులకే అందాయని నేడు అర్హుడైతే చాలు సంక్షేమం కులం, మతం,వర్గం తేడా లేకుండా అందిస్తున్నామని యంయల్ఎ కాటసాని రామిరెడ్డి అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వము కార్యక్రములో బాగంగా సోమవారము మండల కేంద్రమైన సంజామలలో నిర్వహించారు. ఇందులో పాల్గొనడానికివెల్లిన కాటసానికి అక్కడ పూర్వ స్వాగతము లబించింది. అక్కడ సచివాలయ ఉద్యోగులు బారీ కేక్‌ను కట్ చేసి ఎంఎల్ఎకు తినిపించారు. ఈసందర్బముగా రాష్ట్ర అదనపు కార్యదర్శి గుండం సూర్యప్రకాశ్‌రెడ్డితో కలిసి గడప,గపడకు వెల్లారు. ఈసందరబ్బముగా అయన ఏ ఇంటికి వెల్లిన అక్కడ మహిళాలు హారతులు పట్టారు.ఈసందర్బముగా కాటసాని మాట్లాడుతూ మనది అందరి ప్రభుత్వం అందుకే సంక్షేమము అందరికి అందించడము జరుగుతుందని చెప్పారు.వాటిని అందించే సమయంలో ఎక్కడ కులం మతము, వర్గం చూడలేదని అర్హత ఉంటే చాలు వారికి అన్ని అందించామని చెప్పారు. అందులో చిన్న చిన్న సమస్యలుంటే వాటిని సరిచేయడానికి తిరిగి జగనన్న సురక్ష ఏర్పాటు చేసి మీ సమస్యలకు అక్కడిక్కడే పరిసా ్కరము చూపుతున్నామని చెప్పారు. గతంలో ఏదైన పథకము కావాలంటే జన్మభూమి కమిటిలు అవి కూడా వారికి కార్యకర్తలకే దక్కేవని అరోపించారు. అలాగే మనందరి కోసం నిత్యము శ్రామికుడిగా కష్టపడుతున్న జనగన్నను మళ్లి సియం చేసుకోవాలని కోరారు.ఇప్పటి వరకు 98శాతము హామీలను అమలు చేశామన్నారు. కరోనా కాలంలో కూడా సంక్షేమము అందించిన ఏకైన ముఖ్యమంత్రి మన జనగన్న అన్నారు. రెండు సంవత్సరాల పాటు అర్థిక వ్యవస్థ బాగులేక పోయిన అయన కష్టపడి మనకు సంక్షేమ పథకాలు అందించాడని చెప్పారు. రాబోవు 2024ఎన్నికల్లో 175సా ్థనాల్లో మన పారి ్ట వైసిపి గెలువాలన్నారు. వాటిని మన సియంకు కానుకగా ఇవ్వాలని కోరారు.ఈకార్యక్రమంలో మాజీ చైర్మన్ మల్కిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, మండల ఉపాద్యక్షులు చిన్నబాబు, ముచ్చలపురి అలీఖాన్, యంపిడిఓ నాగకుమారు, తహశీలుదారు మల్లికార్జు నరావు, తదితరులు పాల్గొన్నారు.

# వార్త రిపోర్టర్ మధుపై దాడి చేసిన

## వారిని వెంటనే అరెస్టు చేయాలి



**హొళగుంద,జూలై 17,ప్రభాతవార్త :** ఉమ్మడి కర్నూలు జిల్లా మహానందిలో వార్త రిపోర్టర్ మధుపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని ఏపియుడబ్ల్యుజె గౌరవ అధ్యక్షులు బిఎం అమీర్‌సాబ్,అధ్యక్షులు సిహెచ్ నాగరాజు,ఆలూరు వార్త ఆర్‌సి ఇంచార్జ హెచ్ విరుపాక్షి,హెచ్ఎంటి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ బద్రి,సుమన్ టివి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ హరికిషన్,ట్రెజరర్ ఆంజనేయులు అన్నారు. సోమవారం ఏపియుడబ్ల్యుజె ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తహశీల్దార్ హుస్సేన్‌సాబ్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని రోజుల క్రితం మహానందిలో వార్త విలేకరి మధుసుధన్ అధికార పార్టీ నాయకులు భూఆక్రమణలకు పాల్పడుతున్నారని వార్తపత్రికలో కథనం రావడంతో దీనిని మనసులో పెట్టుకుని ఎమ్మెల్యే శిల్పాచక్రపాణి అనుచరులు వీరారెడ్డి మరికొంతమంది వైసిపి గూండాలు మూడ్రోజుల క్రితం మధుపై దాడు చేయడం అమానుషమన్నారు. ఇటీవల జర్నలిస్టులపై దాడులు చేయడం,జర్నలిస్టులపై కేసలు నమోదు చేయడం పరిపాటిగా మారిందన్నారు. గతంలో ఇలాంటి సంస్కృతి లేదని వైసిపి హయాంలో విలేకర్లపై దాడులు అధికమయ్యాయన్నారు. దీనిని జర్నలిస్టులు ముక్తకంఠంతో ఖండించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తక్షణమే వైసిపి నాయకులు వీరారెడ్డి ఆయన అనుచరులపై ఎస్‌సి,ఎస్‌టి అట్రాసిటి కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో విలేకర్లు రవి,నాగరాజు,హొళగుంద వార్త మండల రిపోర్టర్ ముదుస్సర్,మహేష్‌గౌడ్,మంజునాథ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# విలేఖరులపై దాడులు అమానుషం



**నందవరం, జూలై 17, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా మహానంది మండల వార్త విలేఖరి మధుపై దాడి తీవ్ర అమానుషమని దీని ఖండిస్తు మండల కేంద్రమైన నందవరంలో సోమవారం ఏపీయూడబ్ల్యుజే అధ్వర్యంలో మండల రెవిన్యూ అధికారి నిత్యానందరాజుకు, నందవరం ఎస్ఐ సి తిమ్మయ్యకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.కార్యక్రమంలో ఏపీడబ్లు య్‌జే గౌరవాధ్యక్షులు ఆంధ్రజ్యోతి కాసిం, మండల ఏపీడబ్ల్యుజే అధ్యక్షులు వార్త ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ పాత్రికేయ రంగం అంటేనే అవినీతిని బయటకు తీయడమని అలాంటి అవినీతిని బయటకు తీస్తే దాడులు చేయడం సిగ్గుచేటన్నారు. పాత్రికేయులపైదాడులు చేయడం కొందరికి ఫ్యాషన్ అయిపోయిదని అలాంటి వారికి ప్రజలు బుద్ది చెప్పెకాలంలో త్వరలో ఉందన్నారు. మీడియా పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని ప్రస్తుతం మహానంది రిపోర్టర్ మధుపై జరిగిన దాడిని విచారణ జరిపి దోషులపై కేసులు నమోదు చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆంధ్రప్రభ సోమన్న, విశాలాం ధ్ర విశ్వనాధ్, తెలుగు ప్రభ భీమ శేఖర్ తదితర విలేఖరుల పాల్గొన్నారు.

# విలేఖరిపై దాడి హేయమైన చర్య

**-తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన మండల జర్నలిస్టులు, ప్రజాసంఘాల నాయకులు**



**బండిఆత్మకూరు, జూలై 17, ప్రభాతవార్త:** నిర్భయంగా నిక్కచ్చిగా వార్తలు రాసిన ప్రభాతవార్త మహానంది విలేఖరి మధుపై వైసీపీ నాయకులు దాడి చేయడం హేయమైన చర్య అని దాడిని ఖండిస్తు బండిఆత్మకూరు మండలంలోని జర్నలిస్టులు, ప్రజాసంఘాలు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర ్భంగా ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి ఎదుటే వార్త విలేఖరి మధుపై దాడి చేయడం వైసీపీ నాయకుల పరాకాష్టకు అద్దం పడుతుందన్నారు. ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు, పోలీసుల ఎదుటే దాడిచేస్తున్నా ఏవరు అపకపోవడం చాల సిగ్గుచేటని ప్రజాసంఘ నాయకుడు రత్నమయ్య అన్నారు. దాడిచేసిన వైసీపీనాయకులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. నిక్కచ్చిగా వార్తలు రాయడంలో ఏమైనా తప్పులుంటే చట్టపరంగా ఎదుర్కోవాలి కానీ దాడి చేయడం వారి అధికార దర్పానికి నిదర్శనంగా ఉందని గతంలోకూడ ఈ నియోజకవర్గంలో కొంతమంది విలేఖరులపై దాడులు చేసిన సంఘటనలు ఉన్నాయని అరోపించారు. ఈకార్యక్రమంలో పత్రికా విలేఖరులు నాగవర ్ధన్‌రెడ్డి (వార్త జిల్లా ఇంచార్జీ),రంగస్వామి (ప్రజాశక్తి), సురేష్ (వార్త), నాగరాజు (ఆంధ్రప్రభ),కొండయ్య (ఆంధ్రజ్యోతి), జమాల్ (ఈనాడు), అలీ సూర్య, రామరాజు (ప్రజా సంచలనం), నాగకాంత్‌రెడ్డి (కానుక), వెంకటసుబ్బయ్య (జనం), సుబ్బయ్య (విశాలాంధ్ర), సిఐటియు మండల నాయకులు రాజు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

# విద్యావ్యవస్థను నాశనం చేస్తున్న ముఖ్యమంత్రి జగన్



**ఆదోని,జూలై 17,ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యావ్యవస్థను నాశనం చేస్తున్నారని టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధికార ప్రతినిధి బోయ తేజ,నియోజకవర్గ అధ్యక్షులు బెస్త జయసూర్య,ప్రధాన కార్యదర్శి బల్లేకల్లు సూర్య,ఉపాధ్యక్షులు రమేష్, మహేష్,నూర్,మెహబూబ్‌లు మండిపడ్డారు. సోమవారం టిఎన్ఎస్ఎఫ్ ఆద్వర ్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయం నందు సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసమర్థ,అనాలోచిత నిర్ణయాల వల్ల రాష్ట్ర విద్యార్థులందరు తమ విద్యను కొనసాగించలేక ఫీజులు కట్టుకోలేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. దీంతో విద్యకు మద్యలోనే దూరమవుతున్నారన్నారు. జీఓ 51,52 ద్వారా ఎయిడెడ్ విద్యాసంస్థలు నిర్వీర్యం చేసేలా తెచ్చారని ఈ జీఓలు వెనక్కి తీసుకోవాలన్నారు. అలాగే జీఓ 71ని రద్దు చేసి పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న విద్యాదీవెన,వసతి దీవెన కానుకలు వెంటనే చెల్లించాలన్నారు. అమ్మఒడి,అర్హులైన ప్రతిఒక్క పేద విద్యార్థికి ఎలాంటి ఆంక్షలు లేకుండ వర్తింపచేయాలని, హాస్టల్‌లో వసతులు సొంతభవనాలు,మెస్ అండ్ కాస్మోటిక్ చార్జీలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి రవి,గౌతం,సిద్దు తదితరులున్నారు.

# నేడు నంద్యాల డిఎంఅండ్‌హెచ్ఓ

## కార్యాలయం ఎదుట అశావర్కర్ల ధర్నా



**పగిడ్యాల, జూలై 17, ప్రభాతవార్త :** అశావర్కర్ల సమస్యలను పరిష్కరించాలనీ కోరుతూ ఈనెల 18వతేదీన నంద్యాల జిల్లా డిఎంఅండ్‌హెచ్ఓ కార్యాలయం ఎదుట చేపట్టిన ధర్నా కార్యక్రమంలో అశావర్కర్లందరు పాల్గొని జయప్రదం చేయాలనీ సిఐటియు అశవర్కర్స్ యూనియన్ నాయకులు కోరారు. పగిడ్యాల అరోగ్యకేంద్రం పిహెచ్ఎన్ భాగ్యలక్ష్మికి సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు భాస్కరరెడ్డి, మండల కన్వీనర్ రామకృష్ణ, మాట్లాడుతూ అశావర్కర్లకు కనీస వేతనం రూ. 26000లు ఇవ్వాలనీ అశవర్కర్లతో సంబందంలేని పనులు చేయించరాదన్నారు. వేధింపులు, బెదిరింపులు అపాలనీ, ప్రభుత్వం సెలవులు మంజూరు చేయాలనీ నాణ్యమైన సెల్‌ఫోన్ 4జిబి సిమ్ములు ఇవ్వాలనీ డిమాండు చేశారు. 14రకాల యూపులను డౌన్లోడ్ చేసుకుని పనిచేయాలనీ 26రకాల రికార్డులను రాయాలని, ప్రభుత్వం అకౌంట్ జారీ చేసిందన్నారు. సెల్‌ఫోన్ చేయకపోతే చేతి నుండి డబ్బులు పెట్టుకుని కొనుగోలు చేసి పనులు చేయాలనీ, లేకుండే వేతనాలు కట్ చేస్తామనీ ఉద్యోగం నుండి తొలగిస్తామనీ బెదిరిస్తున్నారన్నారు. అశావర్కర్లు రోజు సచివాలయంలో ఉదయం 9గంటల నుండి సాయంత్రం 5గంటలవరకు ఉండాలన్నారు. రెండు సార్లు ఉదయం సాయంత్రం రిజిస్ట్రర్‌లో సంతకాలు చేయాలని అధికారులు వేధిస్తున్నారన్నారు. గ్రూపు ఇన్సూరెన్స్ అమలు చేయాలనీ, నేటివరకు అశవర్కర్లతో డ్యూటీ కాదని, కాబట్టి జిల్లా వైద్యాధికారులు వెంటనే అశవర్కర్లతో సంబందంలేని పనులు చేయించరాదనీ, తగిన అదేశాలు ఇవ్వాలనీ వారు డిమాండ్ చేశారు. సుజాత, రమణమ్మ, శేషమ్మ, లలితమ్మ, అశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దాడిచేసిన దుండగులపై

## కేసు నమోదు చేసి అరెస్టుచేయాలి



**కల్లూరు, జూలై 17, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా మహానంది మండల వార్త తెలుగు దినపత్రి రిపోర్టర్ మధు మహానందిలో జరుగుతున్న భూ అక్రమాలను పరిశీలన చేసి నిజాన్ని నిబ్బర ంగా వార్త రూపంలో ప్రచురణ చేయడం జరిగింది. ఇది సహించలేని భూ భకాసురులు అతనిపై కక్ష పెంచుకొని జగనన్న సురక్ష కార్యక్రమం సందర ్భంగా స్థానిక ఎమ్మెల్యే అండదండలతో అతి దారుణంగా దాడికి పాల్పడడం జరిగింది. ఈఘటనను ఖండిస్తు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఏపీడబ్ల్యుజే ఎఫ్ అధ్వర్యంలో పాణ్యం, కర్నూలు కమిటీలు సోమవారం వినూత్న రీతిలో గుత్తి పెట్రోల్ బంక్ గ్లోబ్ సర్కిల్ నుండి బైక్ ర్యాలీని ఏపీడబ్ల్యుజే జిల్లా అర్గనైజింగ్ కార్యదర్శి చిన్న రామాంజనేయులు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. కల్లూరు తహశీల్దార్ టివి రమేష్‌బాబుకు వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా జిల్లా కలెక్టరు కార్యాలయం వరకు బైక్ ర్యాలీగా నిర్వహించిన అనంతరం కర్నూలు నగరంలో జర్నలిస్టులతో సంయుక్తంగా కలిసి జిల్లా కలెక్టరు కార్యాలయం గాంధీ విగ్రహం వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈసందర ్భంగా ఏపీడబ్ల్యుజే కార్యదర్శి చిన్న రామాంజనేయులు, ఏపీడబ్ల్యుజే నాగరాజు గౌడ్, పాణ్యం నియోజకవర్గ నీలం సత్యనారాయణ (వార్త) ప్రతినిధి ప్రకాష్,ఎఐటియుసి నగర కార్యదర్శి ఎస్ మునెప్ప. జనసేన పార్టీ పత్తికొండ నాయకులు మాట్లాడారు. మహానందిలో జరుగుతున్న భూ అక్రమాలపై ప్రజలు జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లే విధంగా రిపోర్టర్ మధు వార్త రాయడంతో తమ అ క్రమాలు బహిర్గతం చేసి రాజకీయ మనుగడకు కట్టడిచేసినట్లు భావించిన దుండగులు జగనన్న సురక్ష కార్యక్రమంలో వార్త కవరేజ్‌కు వెళ్లిన రిపోర్టర్‌పై కుట్రచేసి దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. దాడి చేసిన వారిని చట్టబద్దంగా పరిశీలన చేసి తక్షణమే అరెస్టు చేయాలని, వారి గన్ లైసెన్స్ రద్దుచేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వంలో అనేక మంది జర్నలిస్టులపై దాడులు జరిగాయని వాటన్నింటిని ఎదుర్కొవడం జరిగిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏపీడబ్ల్యుజే కర్నూలు నగర కమిటీ సహాయకార్యదర్శి మల్లిఖార్జున, పాణ్యం ఉపాధ్యక్షులు విజయ్‌కుమార్, సహాయ కార్యదర్శి నాగేంద్ర, కల్లూరు మండల కమిటీ కార్యదర్శి పరమేష్,కోశాధికారి శ్రీనివాసులు, సభ్యులు లక్ష్మీనారాయణ, వెంకటేశ్వర్‌రెడ్డి, జనార్ధన్, జేమ్స్, దేవరాజు,శ్రీను, ప్రసాద్, మధు, ఏపీడబ్ల్యుజే నాయకులు కొండప్ప,నాగరాజు శ్రీనివాసులు గౌడ్,విశాలాం ధ్ర మేనేజర్ నాగరాజు,వార్త దినపత్రిక సిబ ్బంది, వెంకటేష్, వేణు, కృష్ణమోహన్, పరమేష్, పెద్ద ఎత్తున జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ఆశావర్కర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

**కౌతాళం, జూలై17, ప్రభాతవార్త ;** ఆశావర్కర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఆశావర్కర్ల సంఘం నాయకురాళ్లు, రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు కె.మల్లయ్య, మండల కార్యదర్శి మేలిగిరి ఈరన్న డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఎరిగేరిలో సూపర్‌వైజర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశావర్కర్లతో సంబంధం లేని పనులు చేయించరాదన్నారు. నాణ్యమైన 4జీ సెల్‌ఫోన్లు, సిమ్‌లు ఇవ్వాలని, ప్రభుత్వ సెలవులు, మెడికల్ లీవులు ఇవ్వాలన్నారు. గ్రూపు ఇన్సూరెన్స్ సౌకర్యం కృపంచాలని, ఆశావర్కర్లు పీహెచ్‌సీలకు వస్తే టీఏ, డీఏ ఇవ్వాలన్నారు. లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మంగళవారం కర్నూలులో జరిగే డీఎంఅండ్‌హెచ్ఓ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు అధిక సంఖ్యలో ఆశావర్కర్లు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# జర్నలిస్ట్‌ల పై దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలి



**బనగానపల్లె, జూలై17,ప్రభాతవార్త:** మహానంది విలేకరి మధు పై దాడి చేయడం అమానుషమని ఏఐటీయుసీ నంద్యాల జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బి.శివబాలకృష్ణ ఖండించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాస్తవాలు వెలుగులోకి తీసుకువచ్చిన విలేకరి పై భౌతికదాడులు చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు.దాడులతో జర్నలిస్ట్ ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయాలనుకోవడం చాలా బాధాకరమని ఇలాంటి దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.జర్నలిస్ట్ మధుకు న్యాయం జరగకపోతే ఏఐటీయుసీ ఆధ్వర్యంలో ఆయనకు సహాయం చేయడంలో ఎంత దూరమైన పోతామని ఆయన అన్నారు. ఏఐటీయుసీ బనగానపల్లె నియోజకవర్గ అధ్యక్షులు కుళాయిస్వామి, సుబ్బయ్య,సీపీఐ నాయకులు సంజీవులు,మహిళా సమాఖ్య నాయకురాలు వెంకలక్ష్మమ్మ,రామేశ్వరి,ఉమా,తిరుపాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లు వేసే దమ్ము వైసిపికి ఉందా

**:- మాజీ జడ్‌పిటిసి రాజన్న యాదవ్**

**మద్దికెర,జూలై 17,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మద్దికెరలో ప్రజలు ఇతర ప్రాంతాలకి వెళ్లాలంటే నానా అవస్థలు పడుతూ లేస్తూ ప్రయాణం కొనసాగించాల్సి వస్తుందని మాజీ జడ్‌పిటిసి,మండల తెదేపా నాయకులు రాజన్న యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్దికెర,మొలగవల్లి 15కి.మీల రోడ్డు ఈ వైసిపి ప్రభుత్వం వేయలేకపోయిందన్నారు. అదేవిధంగా మద్దికెర,బురుజుల 8కి.మీల రోడ్డు వేయలేక కుంటుసాకులతో మండల వైసిపి నాయకులు పాలనను కొనసాగిస్తున్నారన్నారు. రోడ్డు వేసే దమ్ము,ధైర్యం మీకు ఉందా..అని సవాల్ విసిరారు. వైసిపి నాయకులు చేస్తున్న ఆగడాలని అన్ని గమనిస్తున్నారని త్వరలో మీరు చేస్తున్న అక్రమాలు ఆధారాలతో సహా బయట పెట్టడానికి సిద్దంగా ఉన్నామన్నారు. మండలంలో అత్యధిక రోడ్లు అభివృద్ధి చేసిన ఘనత ఒక్క తెలుగుదేశం పార్టీదేనన్నారు. సంక్షేమ పథకాల పేరుతో ప్రజల సొమ్మును దుర్వినియోగం చేస్తున్నారని వాపోయారు. ఈ కార్యక్రమంలో కమ్మ చంద్రన్న,చంద్రశేఖర్‌గౌడ్,గద్దం రామాంజి,కృష్ణ,హరి, చంద్ర తదితరులున్నారు.

# ఘనంగా అంతర్జాతీయ న్యాయ దినోత్సవం

**ఆదోనిలీగల్, జూలై17, ప్రభాతవార్త ;** ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (అవోపా), అవోపా మహిళా విభాగ్ వారిచే ఆర్యవైశ్య హాస్టల్‌లో సోమవారం అంతర్జాతీయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అవోపా ప్రెసిడెంట్ వంకదారు శ్రీనాథ్‌గుప్తా, మహిళా విభాగ్ అధ్యక్ష కార్యదర్శులు బూదూరు సంగీత, వంకదారు మమతాశ్రీ ఆధ్వర్యంలో అడ్వకేట్ రవీంద్ర, మహిళా అడ్వకేట్లు అనిత, సబితారాణి, టీజీ బాలత్రివేణి, శ్రీలలిత, సత్యశ్రీ, శ్రీలావణ్య తదితరులను సన్మానించి కేకు కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. లాయర్ల వల్ల సమాజానికి జరుగుతున్న మేలుని, సేవలను ప్రశంసించారు. న్యాయవాదుల అవసరం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కాకుబాల్‌నగేష్, అవోపా అధ్యక్ష కార్యదర్శులు శ్రీధర్, పరచూరి రఘు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై దాడి ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనం..



**తుగ్గలి,జూలై 17,ప్రభాతవార్త :** జర్నలిస్టులపై దాడి ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని,నంద్యాల జిల్లా మహానంది మండలం వార్త విలేకరి మధు జగనన్న సురక్ష కార్యక్రమం న్యూస్ కవరేజ్‌కి వెళ్లిన అతనిపై దాడి చేసిన వారిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని సీనియర్ రిపోర్టర్లు శ్రీనివాసులు,రామచం ద్రారెడ్డి,నాగేంద్ర,ఇమామ్‌లు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రమైన తుగ్గలిలో తహశీల్దార్ కార్యాలయం నందు తహశీల్దార్ రవికి ఏపిడబ్ల్యుజెఎఫ్,ఏపిడబ్ల్యుజె యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో వినతిని అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాస్తవాలను వార్తలుగా రాస్తే అధికార పార్టీ నాయకులు దాడులు చేయడం హేయమైన చర్య అన్నారు. ఏకంగా ఎమ్మెల్యే సమక్షంలో ఎమ్మెల్యే అనుచరులు జర్నలిస్టుపై దాడి చేయడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనన్నారు. సమాజ శ్రేయస్సు కోసం పాటుపడే జర్నలిస్టులపై దాడులు సరికాదన్నారు. ఈ మధ్యకాలంలో జర్నలిస్టులపై దాడు లు ఆందోళన కలిగిస్తున్నాయన్నారు. ఇలాంటి దాడులు పునరావృతం కాకుండ రాష్ట్ర ప్రభుత్వం జర్న లిస్టులపై దాడికి పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో జర్నలిస్టులు రామచంద్రారెడ్డి,విజయ్,భార్గవ్,శేఖర్,మహేష్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు క్షమాపణలు చెప్పాలి

**పాములపాడు ,జూలై17,ప్రభాతవార్త :** సొంత నియోజకవర్గంలో దళిత ఎమ్మెల్యేకు తెలియకుండా అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి వెంటనే ఎమ్మెల్యేకు క్షమాపణలు చెప్పాలని మహుజన సమాజ్‌వాదిపార్టీ నందికొట్కూరు నియోజకవర్గ ఇంచార్జ్ లింగాల స్వాములు డిమాందు చేశారు.సోమవారం పాములపాడులోని అంబేద్కర్ విగ్రహం వద్ద మంత్రి ఆర్కెరోజాకు వ్యతిరేకంగా నిరసలు తెలిపారు.ప్రోటోకాల్ పాటించకుండా నియోజకవర్గం పరిధిలో మంత్రి ఆర్కె రోజా అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారని తెలిపారు.మంత్రిగ తీరు దళితుల పట్ల ఏమాత్రం గౌరవం ఉందో అర్థం చేసుకోవాలని ప్రజలకు సూచించారు.మంత్రి ఆర్కె రోజా తీరును నిరసిస్తూ బహుజనసమాజ్‌వాది పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడుతామని తెలిపారు.

# చౌడేశ్వరి జయంతి వేడుకలు



**కొత్తపల్లి,జూలై17,ప్రభాతవార్త ;** మండల కేంద్రంలో సోమవారం చౌడేశ్వరి ఆలయంలో చౌడేశ్వరి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఉదయం ఆలయ అర్చకులు అమ్మవారికి జలాభిషేకము ,కుంకుమార్చన నిర్వహించి అమ్మవారికి ప్రత్యేకంగా అలంకరణ చెసి విశేష పూజలు నిర్వహించారు. భక్తులు అమ్మవారికి కాయ,కర్పూరము, దీప నైవేద్యాలు సమర్పించి అమ్మవారిని దర్శించుకున్నారు.


**కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్**

CanFinHomes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS + DEPOSITS Translating Dreams into Reality

కర్నూలు బ్రాంచి, షాపు నెం.18 & 19, 1వ అంతస్తు, టి.జె.షాపింగ్ మాల్, ఆర్.ఎస్.రోడ్, కర్నూలు, ఆం.ప్ర-518004,ఫోన్:08518-222335, మొబైల్:7625079211.
e-Mail : kurnool@canfinhomes.com, (CIN No.: L85110KA1987PLC008699)

**డిమాండ్ నోటీసు**

**సెక్యూరిటైజేషన్ చట్టం 13(2) క్రింద సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (సర్ఫేసి చట్టం) తో కలిపి చదవబడే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 (రూల్సు) ప్రకారం**

సర్ఫేసి చట్టం మరియు అందలి సెక్షన్ 13(12) క్రింద రూల్ 3 తో కలిపి చదవబడే విధంగా తనకు సంక్రమించిన అధికారములతో **"కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్"** వారి అధీకృత అధికారిగా యున్న ఈ దిగువ సంతకందారుడు ఈ పై సదరు చట్టం నందలి సెక్షను 13(2) క్రింద ఈ దిగువ చెప్పబడిన ఋణగ్రహీతలు / హామీదారులు కు డిమాండ్ నోటీసు జారీ చేసినారు. మరియు సదరు నోటీసు నందు చెప్పిన బకాయి మొత్తములను నోటీసు స్వీకరించిన 60 దినములలోగా తిరిగి చెల్లించవలసినదిగా కోరినారు.

సదరు నోటీసులు ఋణగ్రహీతలచే స్వీకరించబడక తపాల శాఖ అధికారులచే తిరిగి మాకు పంపటమైనది. కావున కంపెనీ వారు సరియగు ముందస్తు జాగ్రత్తలతో ఈ డిమాండ్ నోటీసు ప్రచురించుచున్నారు. (రూల్ 3(1) నందలి ప్రొవిజన్స్ ప్రకారం) ఈ దిగువ సంతకందారుడు పైన చెప్పిన చట్టం ప్రకారం చెప్పబడిన ఋణగ్రహీతల చివరి తెలిసిన చిరునామా ఆవరణలకు ఈ నోటీసులు అతికించుటకు ఆదేశములు జారీచేసినారు.

ఋణము తిరిగి చెల్లించుట కొరకు ఈ దిగువ ఆస్తులు ఈ క్రింద వివరముగా చెప్పిన ప్రకారం సంబంధిత వ్యక్తులచే కంపెనీ వారికి హామీ మరియు తనఖా ఉంచబడినవి.

| వ. నెం. | ఋణగ్రహీత/హామీదారుల పేర్లు మరియు చిరునామా | స్థిరాస్తుల వివరములు | ఎన్ పి ఎ తేది | డిమాండ్ నోటీసు ప్రకారం చెల్లించవలసిన బకాయి |
|---|---|---|---|---|
| 1. | 1) శ్రీ మల్లవరపు శ్యామ్ బాబు (దరఖాస్తుదారు), డి.నెం.40-354-27, నంద్యాల గేట్, పార్క్ రోడ్డు, కర్నూలు, కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్-518001. 2) శ్రీమతి మల్లవరపు ఝాన్సీ రాణి (సహ-రఖాస్తుదారు), డి.నెం.40-354-27, నంద్యాల గేట్, పార్క్ రోడ్డు, కర్నూలు, కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్-518001. | ఆంధ్రప్రదేశ్, కర్నూలు జిల్లా, కల్లూరు సబ్-రిజిస్ట్రేషన్, సోమిశెట్టి నగర్ (బి-బ్లాక్), కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్, కల్లూరు గ్రామం, దక్షిణం భాగం, ప్లాట్ నెం.47, సర్వే నెం.684, 685/బి2 లోని 127 చ॥గ॥లు విస్తీర్ణంతో గల ఆస్తి. హద్దులు : తూర్పు : ప్లాట్ నెం.46, దక్షిణం : ప్లాట్ నెం.48, పడమర : 33 అ॥ల వెడల్పు రోడ్డు, ఉత్తరం : ప్లాట్ నెం.47 లోని మిగిలిన ప్లాట్. | 29.06.2023 | తేది.29.06.2023 నాటికి రూ.14,91,298/- (అక్షరాల పద్నాలుగు లక్షల తొంభై ఒక్క వేల రెండు వందల తొంభై ఎనిమిది రూపాయలు మాత్రమే) |
| 2. | 1) శ్రీ దూదేకుల ఇమామ్ ఖాసిమ్ (దరఖాస్తుదారు), డి.నెం.3-146, సంతోష్ నగర్, మామిడాలపాడు, కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్-518003. 2) శ్రీమతి దూదేకుల నూర్‌జహాన్ (సహ-రఖాస్తుదారు), డి.నెం.3-146, సంతోష్ నగర్, మామిడాలపాడు, కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్-518003. | ఆంధ్రప్రదేశ్, కర్నూలు జిల్లా, కల్లూరు, ఇందిరా గాంధీ కాలనీ, జాయ్ హోమ్స్ దగ్గర & సెయింట్ క్లారెట్ స్కూల్ వెనుక, ప్లాట్ నెం.44ఎ, 44బి, సర్వే నెం.153 లోని 266.66 చ॥గ॥లు విస్తీర్ణంతో గల ఆస్తి. హద్దులు : తూర్పు : ఇతరుల భూమి, దక్షిణం : ప్లాట్ నెం.45-ఎ, పడమర : 33 అ॥ల వెడల్పు రోడ్డు, ఉత్తరం : ప్లాట్ నెం.43-బి. | 29.06.2023 | తేది.29.06.2023 నాటికి రూ.14,86,612/- (అక్షరాల పద్నాలుగు లక్షల ఎనభై ఆరు వేల ఆరు వందల పన్నెండు రూపాయలు మాత్రమే) |

*పైన చెప్పిన తేది నుండి అంగీకరించబడిన ఒప్పందరేట్లు ప్రకారం బకాయి సొమ్ము తిరిగి పూర్తిగా చెల్లించువరకు వర్తించు తదుపరి వడ్డీతో చెల్లించవలెను.

ఇందుమూలముగా మీరందరూ పైన చెప్పిన మొత్తము మరియు ఒప్పంద వడ్డీలతో కలిపి ఈ నోటీసు ప్రచురించబడిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా కోరటమైనది. అట్లు విఫలమైన ఎడల ఈ దిగువ సంతకందారునిచే సర్ఫేసి చట్టం క్రింద పైన చెప్పిన భద్రత ఆస్తులపై తగు చర్యలు తీసికొనుట ఆవశ్యకమగును. తదుపరి ఋణగ్రహీతలు / హామీదారులు తమ సెక్యూర్డు ఎస్సెట్సు తిరిగి పొందుటకు సదరు పై యాక్ట్ నందలి సెక్షను 13(8) లోని ప్రొవిజన్స్ క్రింద లభ్యమగు కాలపరిమితి గమనించవలసినదిగా కోరడమైనది.

తేది : 17.07.2023, ప్రదేశం : కర్నూలు — సం/- అధీకృత అధికారి, కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

